


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి :14 సంచిక :02 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 02-01-2026 పేజీలు :12 వెల :03/-


## అలర్ట్.. తిరుమలలో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందంటే

పల్లెవెలుగు జనవరి 2




వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం వేలాదిగా సామాన్య భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా రేపటి నుంచి సర్వదర్శనానికి తిరిగి అనుమతి ఇవ్వనున్న నేపథ్యంలో, ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు రావడంతో రద్దీ భారీగా పెరిగింది. తిరుమల, జనవరి1 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి, న్యూఇయర్ వరుస సెలవులతో తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. వైకుంఠ ద్వార దర్శనం కోసం వేలాదిగా సామాన్య భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ముఖ్యంగా రేపటి నుంచి సర్వదర్శనానికి తిరిగి అనుమతి ఇవ్వనున్న నేపథ్యంలో, ముందుగానే పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు రావడంతో రద్దీ భారీగా పెరిగింది. సామాన్య భక్తులతో పాటు వీఐపీలు కూడా తిరుమలకు భారీగా తరలి వచ్చి కలియుగ వైకుంఠనాథుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. టీటీడీ అధికారుల అంచనాలకు మించి భక్తులు చేరుకోవడంతో, ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన క్యూ లైన్ నుంచి భక్తులను క్రమబద్ధంగా లోపలి క్యూ లైన్లలోకి అనుమతిస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ఆహారం, భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేసినట్లు అధికారులు తెలిపారు. క్యూ లైన్లలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, భక్తుల కదలికలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వైకుంఠ ద్వార దర్శనం, సర్వదర్శనం ప్రారంభం కారణంగా వచ్చే కొన్ని రోజులు తిరుమలలో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని టీటీడీ అధికారులు తెలిపారు.

## ఏఐ ప్రయోజనాలు అందరికీ అందాలి : రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ జనవరి 2 పల్లెవెలుగు:



కృత్రిమ మేధస్సు (ఏఐ)ను 'భారీ అవకాశం'గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివరి?ంచారు. దీని ప్రయోజనాలు అందరీ అందేలా చూసుకోవడం చాలా అవసరమని ముర్ము తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ గురువారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. స్కిల్ ఇండియా మిషన్‌కు చెందిన స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ (ఎస్ఓఏఆర్) కింద ఈ కార్యక్రమం జరిగింది. సామాజిక, ఆర్థిక, సాంకేతిక అడ్డంకులను తగ్గించడానికి ఏఐను ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి సూచించారు. దేశంలో ఏఐ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, ఏఐ నిపుణుల కొరతను తీర్చడానికి డేటా సైన్స్, ఏఐ ఇంజనీరింగ్, డేటా అనలిటిక్స్ వంటి నైపుణ్యాలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తాయని రాష్ట్రపతి తెలిపారు. రాబోయే ఏళ్లలో దేశ జిడిపి, ఉద్యోగాల సృష్టి, ఉత్పాదకతకు దోహదపడటంలో ఏఐ గణనీయమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, స్కిల్ ది నేషన్ ఛాలెంజ్ లక్ష్యం ఏఐ అభ్యాసం, ఆవిష్కరణలను భారీ ఎత్తున ప్రోత్సహించడమేనని రాష్ట్రపతి తెలిపారు.

## శీతాకాలం రాగి జావ తాగవచ్చా..?



పల్లెవెలుగు:

శీతాకాలం, వర్షాకాలంలో రోగాలు ముసురుతాయి. ఈ సమయంలో వ్యాధి నిరోధకతను పెంచుకోవాలి. వేడి తగ్గుతుంది. నిపుణులు సూచిస్తున్నారు.

## నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

-నిబంధనలు పాటిస్తే అడ్డుకట్ట: మంత్రి పొన్నం

హైదరాబాద్/పంజాగుట్ట, జనవరి 1 పల్లెవెలుగు:



అతి వేగం, నిర్లక్ష్యం, మద్యం తాగి వాహనం నడపటం, రాంగ్ రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో ఏటా 26 వేల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, 8 వేల మంది చనిపోతున్నారని, సగటున రోజూ 22 మంది చనిపోతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించడం ఒక్కటే మార్గమని చెప్పారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం పొన్నం ప్రారంభించారు. రోడ్డు భద్రతా మాసోత్సవ పోస్టర్, వాహనాల స్టిక్కర్, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ అవగాహన పుస్తకాలను ఆవిష్కరించారు.

## కేసీఆర్‌కు నచ్చితే ఎంత?.. నచ్చకుంటే ఎంత?: మంత్రి ఆనం

నెల్లూరు, జనవరి 2 పల్లెవెలుగు:




మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన విమర్శలు చూస్తే బాధేసిందన్నారు. నెల్లూరు, జనవరి 1: కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు.(నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.

## జాబితాలు మార్చుకున్న భారత్, పాక్

•పాక్ జైళ్లలో 257 మంది భారతీయులు

•అందులో 199 మంది మత్స్యకారులు

న్యూఢిల్లీ : జనవరి 2 పల్లెవెలుగు:



భారత్, పాక్‌లు ఖైదీలు, అణుకేంద్రాల జాబితాలను మార్చుకున్నాయి. గత ఒప్పందాల ప్రకారం ఇరు దేశాలు జాబితాలను మార్చుకున్నాయి. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. 1988న డిసెంబర్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రెండు దేశాలు తమ దేశాల్లోని అణువిద్యుత్ కేంద్రాలపై దాడులు నిషేదం. అలాగే ఆయా దేశాల్లోని అణు కేంద్రాల జబితాను పరస్పరం మార్చుకోవాలి. దీని ప్రకారం జాబితాలు మార్చుకున్నామని పాక్ విదేశీ వ్యవహారాల ప్రతినిధి తాహీర్ ఆంద్రాబి మీడియాకు తెలిపారు. భారత హై కమిషన్ కార్యాలయంలో ఈ జాబితాను అందజేసామన్నారు. అలాగే 2008 కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం ఖైదీల జాబితాను మార్చుకున్నామన్నారు. పాక్ జైళ్లలో 257 మంది ఖైదీలున్నారని, వారిలో 199 మంది మత్స్యకారులని, మరో 58 మంది సాధారణ పౌరులని తెలిపారు. వీరి జాబితాను ఇస్లామాబాద్‌లోని భారత హై కమిషన్‌కు అందజేసామని తెలిపారు. ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా రెండు దేశాలు ప్రతీ సంవత్సరం జనవరి, జులై నెలల్లో జబితాలు మార్చుకుంటాయని ఆయన తెలిపారు.

## రెండు రోజులపాటు పొగమంచు

•భారత వాతావరణ సంస్థ

పల్లెవెలుగు:-అమరావతి బ్యూరో :



రాష్ట్రంలోని రెండు రోజులపాటు అక్కడక్కడ పొగమంచు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర కోస్తా, యానాంలలో దిగువ ట్రోపో ఆవరణలో వాయువ్య దిశగా, దక్షిణ కోస్తా, రాయలసీమలలో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. వచ్చే రెండు రోజులపాటు కనిష్ట ఉషో?గ్రతల నమోదులో పెద్దగా మార్పు ఉండబోదని వెల్లడించింది. తదుపరి మూడు రోజుల్లో అక్కడక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకూ తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో పొగమంచు కారణంగా చలి తీవ్రత పెరిగింది. కనిష్ట ఉషో?గ్రతలు 5 నుంచి 10 డిగ్రీలలోపు ఈ ప్రాంతాల్లో నమోదవు తున్నాయి. ఇతర ప్రాంతాల్లో 10 నుంచి 15 డిగ్రీలలోపు కనిష్ట ఉషో?గ్రతలు నమోదవుతు న్నాయి. దీంతో రాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా నమోదవుతోంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 02-01-2026

# 2026లో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి






## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పిలుపు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా గురువారం నంద్యాల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా సర్వోన్నత అధికారి రాజకుమారి గణియా ని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరంలో జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాల ఫలితాలను గుర్తు చేస్తూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు క ృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం 2026లో నంద్యాల జిల్లాను అభివ ృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన, సమర్థవంతమైన సేవల అందింపు దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, వ ృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సత్వర సేవలు అందించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం, రీ-సర్వే ప్రక్రియ, భూ హక్కుల పరిరక్షణ, పెన్షన్లు, గ ృహ నిర్మాణం, ఉపాధి కల్పన వంటి అంశాలలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ అభివ ృద్ధి, పట్టణ సౌకర్యాల విస్తరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలని కోరారు. "ఆరోగ్యవంతమైన సమాజమే అభివ ృద్ధికి పునాది" అని పేర్కొన్న జిల్లా కలెక్టర్, ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ప్రతి ఉద్యోగి ప్రజలతో సానుకూలంగా మెలిగి, సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించే ద ృక్పథం కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాను మరింత అభివ ృద్ధి పథంలోకి తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిదేనని గుర్తు చేస్తూ, 2026 సంవత్సరం నంద్యాల జిల్లాకు సుభిక్షం, సంక్షేమం, సమగ్ర అభివ ృద్ధి కలిగిన సంవత్సరంగా నిలవాలని ఆకాంక్షించారు.

# దొంగలు బాబోయ్ దొంగలు సేవా కార్యక్రమాల్లో స్టువర్టుపురం దొంగలు







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

దొంగలు బాబోయ్ దొంగలు నంద్యాల జిల్లాలో జరుగుతున్న సేవా కార్యక్రమంలో స్టువర్టుపురం దొంగలు పడ్డారని జిల్లా ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. నంద్యాల జిల్లాలో ఒక సేవా మూర్తి, విశాల హ ృదయముతో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చేయలేని సేవలను తమ సొంత నిధులు వెచ్చించి పేదలను, రైతులను, రోగులను, నిరుద్యోగులను ద ృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలను కొన్ని నెలల క్రితమే శ్రీకారం చుట్టారు. నంద్యాల జిల్లాలోని నిరుద్యోగులకు, రోగులకు, పేదలకు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క సేవా కార్యక్రమాలు చేస్తూ సేవా మూర్తి ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటు ప్రజలు గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. ఆయన చేస్తున్న సేవలకు కొందరు అక్రమార్కులు తోడై అందినకాడికి దోచుకుంటున్నారని ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు . సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తికి సహకరించవలసిందిగ పోయి సందట్లో సడేమియా అనే తిరుతో చోరబడి తమ చేతివాటన్ని ప్రదర్శించి అందినకాడికి దండుకుంటున్నారని ప్రజలు గుసగుస లాడుకుంటున్నారు. నంద్యాల జిల్లాలోని పేద ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆ మహానుభావుడి వంచన చేరిన కొంతమంది స్వార్థ పరులు ఆయన చేసే సేవా కార్యక్రమాలకు గండి కోటే విదంగ స్టువర్టుపురం దొంగల అవతారం ఎత్తారని ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశంగ మారుతుంది . నంద్యాల జిల్లాలో నిరుద్యోగులు , రోగులు, పేదల ప్రజలు , రైతుల కోసం ఆ సేవా మూర్తి డబ్బును చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగింది. ఆ చెక్కులు సరైన నిరుద్యోగులకు, రోగులకు, పేదలకు, రైతులకు చేరాయా ? లేదో ? అని జిల్లా ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో చేస్తున్న సేవా కార్యక్రమలలో పడ్డ స్టువర్టుపురం దొంగలు పేదలకు ఆ చెక్కలను అందనీయకుండా తమతో పాటు తమ సంబందికుల జేబులు నింపుకున్నారని కూడా జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. సేవా కార్యక్రమంలో పడ్డ దొంగలు సేవా మూర్తి బామ్మర్దులా ? తమ్ముని కొడుకులా ? అక్క, చెల్లి పిల్లలా ? లేకపోతే సేవా మూర్తి భార్య తరపున బంధువులా ? అనే అనుమానాలు జిల్లా ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా నంద్యాల జిల్లాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహానుభావుడు తమ సేవా కార్యక్రమంలో పడ్డ స్టువర్టుపురం దొంగలను సేవా కార్యక్రమాలలో పాలుపచ్చుకోనియకుండ , తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు అక్రమార్కులను దూరంగా పెడితే బాగుంటుంది అని ప్రజాభిప్రాయం వ్యక్తం అవుతుంది . దీని వల్ల పేద ప్రజల కోసం చేస్తున్న సేవలు సజావుగా జరిగే అవకాశం ఉంటుందని, ఈవిషయం పై ఆ సేవా మూర్తి పునరాలోచించి తగు నిర?యం తీసుకుంటే బాగుంటుందని నంద్యాల జిల్లా లోని పేద ప్రజానికానికం కోరుకుంటూన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసం-2026 ప్రారంభం







## -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే నిజమైన రోడ్డు భద్రత అని, ప్రజల సహకారం మరియు సమిష్టి క ృషితోనే సురక్షిత రహదారులను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో నూతన సంవత్సర సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 ప్రారంభోత్సవ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ రోడ్డు భద్రత బ్యానర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టుతున్నాయని తెలిపారు. ఇది కేవలం గణాంకాల అంశం కాదని, సమాజంగా మనందరి బాధ్యతగా భావించి మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, ముఖ్యంగా యువత, ద్విచక్ర వాహనదారులు మరియు పాదచారులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో రోడ్డు భద్రతపై సమగ్ర ద ృష్టి సారించడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ ఏడాది జాతీయ రోడ్డు భద్రతా మాసం నినాదంగా ఎంపిక చేసిన"శిక్షతో భద్రత, సాంకేతికతతో పరివర్తన", రోడ్డు భద్రత సాధనకు ఎంతో ప్రాసంగికమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షతో భద్రత అనగా ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహన చలనం అలవాట్లను పెంపొందించడమని వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదన్న స్పష్టమైన సందేశం ప్రతి ఒక్కరికి చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ సాంకేతికతతో పరివర్తన అనగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రోడ్డు ప్రమాదాలను ముందుగానే నివారించడమని పేర్కొన్నారు. ఏ ఐ ఆధారిత కెమెరాలు, స్పీడ్ మానిటరింగ్ వ్యవస్థలు, ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి చర్యల ద్వారా రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు. రోడ్డు భద్రత లక్ష్య సాధనకు పోలీస్, ఆర్ బీ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు, ఏపీఎస్ఆర్టీసీ ఎన్ హె చ్ఎ ఐ తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసం సందర్భంగా జిల్లాస్థాయిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు కొలిచే లక్ష్యాలను నిర్దేశించుకొని, జీరో ఫాటాలిటీ దిశగా ముందడుగు వేయాలని కలెక్టర్, ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా అధికారి శివారెడ్డి ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం పురస్కరించుకొని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన సంధ్య విక్రమ్



సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 1

నూతన సంవత్సరం పురస్కరించుకొని కోడుమూరు నియోజవర్గం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే దిశగా జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడలను కోడుమూరు నియోజకవర్గ నలుమూలలో ప్రోత్సహించే దిశగా జనసేన పార్టీ అడుగులు వేస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బెలగల్ మండలం నాయకులు వెంకటేష్ ఫారుక్ పరమేష్ శిక్ష రామ్మూర్తి ప్రసాద్ యువరాజు మాణిక్యం తిమోతి వెంకటరాముడు సురేంద్ర బాలక ృష? గౌడ్ మరియు భారీగా జనసేన కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన అధికారులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 1 :

నూతన సంవత్సరం సందర్భంగా బండి ఆత్మకూరు మండలానికి చెందిన అధికారులు గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని కలిశారు. తాసిల్దార్ పద్మావతమ్మ తో పాటు డిప్యూటీ తాసిల్దార్, గ్రామ రెవెన్యూ కార్య దర్శులు ఎమ్మెల్యేను కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. తర్వాత మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి గాయత్రి, డిప్యూటీ మండల పరిషత్ అధికారులు,పురుషోత్తమ్, చంద్రమౌళి, తో పాటు లింగాపురం, పార్నపల్లి, బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు ఇరాన్,అక్బర్ ఎమ్మెల్యే ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు అందరినీ ఆయా శాఖలకు చెందిన సచివాలయ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## -నేడు ఏ కోడూరుకు ఎమ్మెల్యే బుడ్డా

మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో పర్యటిస్తారని తహసిల్దార్ పద్మావతమ్మ పేర్కొన్నారు. గ్రామంలోని రైతులకు నూతనంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తారని తాసిల్దార్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొనే ఈ సమావేశానికి అధికారులందరూ హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## అక్కను వదిలి వస్తూ ప్రమాదంలో యువకుడు దుర్మరణం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 1 :

నూతన సంవత్సరం ఓ పేద కుటుంబాన్ని విషాదఛాయలో నింపేసింది. అక్కను అత్తవారింట్లో వదిలి వస్తూ రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గురువారం దుర్మరణం చెందాడు. బండి ఆత్మకూరు లోని కొత్త కొట్టాలకు చెందిన చెందిన షేక్ నూర్ భాషా ( ఆటో జానీ) కుమారుడు షేక్ మౌలాలి (22)పాలిష్ కట్టర్ గా పనిచేస్తూ ఉన్నాడు. పుట్టింటికి వచ్చిన తన అక్కను ఐలూరు గ్రామానికి వదిలి మోటార్ సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తున్నాడు. నంద్యాల సమీపంలోని గ్యాస్ గోడౌన్ వద్ద కొత్తపల్లి నుండి వస్తున్న ఆటో వేగంగా వచ్చి మౌలాలి మోటార్ సైకిల్ కు ఢీ కొట్టిందని తెలుస్తోంది. దీనితో మౌలాలి తలకు బలంగా గాయాలు అయ్యాయి. ఈ సంఘటన జరిగిన వెంటనే పారిపోయాడని తెలుస్తోంది. స్థానికులు ఈ విషయాన్ని గుర్తించి అంబులెన్స్ వాహనానికి సమాచారం అందించారు. మౌలాలిని నంద్యాల కు తరలించిన మేరకు అక్కడ చికిత్స పొందుతూ మ ృతి చెందాడని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై నంద్యాల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### - హెల్మెట్ పెట్టుకొని ఉంటే

మౌలాలి హెల్మెట్ పెట్టుకుని ఉంటే స్వల్ప గాయాలతోనే బతికి బయటపడేవాడని పలువురు పేర్కొంటున్నారు. మోటార్ సైకిల్ పై ప్రయాణాలు చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించు కోవాలని పోలీసులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటికీ ఈ విషయాన్ని చాలామంది యువకులు పెడచెవిన పెడుతున్నారు. ఇలాంటి సంఘటనలు ద ృష్టిలో ఉంచుకొని అయినా మోటార్ సైకిల్ పై ప్రయాణాలు చేసేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా వినియోగించుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## టీకొట్ల పై అదనపు భారం

నంద్యాల . జనవరి 01 . (పల్లె వెలుగు ):



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన సంవత్సర శుభాకాంక్షలతో వాణిజ్య సిలిండర్ పైన 111 రూపాయలు పెంచి భారం వేసినది సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి విమర్శించారు.వాణిజ్య సిలిండర్ పైన 111 రూపాయలు పెంచడం వలన టీ కొట్టు ల వారు బజ్జీల అంగళ్లవారు టిఫిన్ సెంటర్ల వారు హొటల్ వారు అదనంగా భారం పడడం వలన నెలకు కనీసం ఆరు సిలిండర్లు కొనుగోలు చేసిన 666 రూపాయలు అవుతుంది .కొత్త సంవత్సరములో అందరూ బాగుండాలి సుఖసంతోషాలతో ఉండాలి వ్యాపారం అభివ ృద్ధి చెందాలి అనే ఒకవైపు తెలియజేస్తున్న గల్లి నుండి ఢిల్లీ వరకు నాయకులు ఈ విధంగా భారం పడడం సరైనది కాదు అని తెలుస్తుంది .కార్పొరేట్ సంస్థలకు నూతన సంవత్సర సందర్భంగా లాభాలు చేకూర్చి పెట్టి టీ వ్యాపారం నుండి పైకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత టీకొట్ల పైన భారం వేయడము వారికి నష్టం చేకూర్చడమే నూతన సంవత్సరంగా జరిగిన ఫలితము అని సిపిఎం మాజీ జిల్లా నాయకులు ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి విమర్శించారు.

## కర్నూలు జిల్లా జడ్జి , కర్నూలు రేంజ్ డిఐజి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిఐజి విక్రాంత్ పాటిల్





**-డీఐజి గా పదోన్నతి స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందనలు తెలిపిన...**

**-జిల్లా జడ్జి , కర్నూల్ రేంజ్ డిఐజి.**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఎస్పీ స్థాయి నుండి డీఐజీ గా పదోన్నతి స్వీకరించారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా జడ్జి శ్రీ కబర్ధి , కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ లను డిఐజి శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. డీఐజీగా పదోన్నతి స్వీకరించిన శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారికి జిల్లా జడ్జి , కర్నూల్ రేంజ్ డిఐజి అభినందనలు తెలియజేశారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో శ్రీ విక్రాంత్ పాటిల్ అడిషనల్ ఎస్పీలు , డీఎస్పీలు, సిఐలు , ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు , డిపిఓ మినిస్టీరియల్ సిబ్బంది , ఇతర శాఖల సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డిఐజి శ్రీ విక్రాంత్ పాటిల్ , కర్నూల్ ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెట్ శ్రీ దీపికా పాటిల్ ఐపిఎస్ కలిసి కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి , క్యాంపు కార్యాలయంలోని సిబ్బందికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## కొప్పుల ప్రసాద్ రచించిన"నేనొక విశ్వ వ్యాపకుడను" పుస్తకావిష్కరణ



హైదరాబాద్. జనవరి 01 . (పల్లె వెలుగు ):

హైదరాబాద్ (చిక్కడపల్లి):మహర్షి వాల్మీకి సాంస్క ృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి కొప్పుల ప్రసాద్ రచించిన "నేనొక విశ్వ వ్యాపకుడను" కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం జనవరి 1వ తేదీన ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాజ గానసభలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ వి.డి. రాజగోపాల్ అధ్యక్షత వహించారు.?డాక్టర్ ఎం. నరసింహప్ప ఐఆర్ఎస్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ చీఫ్ ఐటి పుస్తకాన్ని ఆవిష్కరించారు. రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రముఖ కవితా సమీక్షకులు ఎ.యల్. క ృషా?రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తక సమీక్ష చేశారు. "ప్రసాద్ కవిత్వంలో ఆనందం, విషాదం సమపాళ్లలో ఉన్నాయి. ఆయన రచనలు చదువుతుంటే దేవులపల్లి క ృష?శాస్త్రి, శ్రీశ్రీల కవిత్వాన్ని తలపిస్తున్నాయి. ప్రతి కవితలోనూ భాషా సౌందర్యం, భావం, శిల్పం అదుతంగా కుదిరాయి" అని కొనియాడారు.?డాక్టర్ వి.డి. రాజగోపాల్: "కరువు సీమ నుంచి వికసించిన సాహితీ కుసుమం కొప్పుల ప్రసాద్. ఇటువంటి ప్రతిభావంతులైన కవులకు ప్రభుత్వం లేదా దాతలు ఆర్థిక సహాయం అందిస్తే మరిన్ని గొప్ప సాహితీ గ్రంథాలు వెలుగులోకి వస్తాయి" అని పేర్కొన్నారు.రచయిత కొప్పుల ప్రసాద్ తన పుస్తక ముద్రణకు ఆర్థిక సహకారం అందించిన ఎ.యల్. క ృషా?రెడ్డి గారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. తాను నిత్య సాహితీ క ృషీవలుడినని, తెలుగు భాషపై ఉన్న మక్కువతో మరిన్ని రచనలు చేస్తానని వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో కళారత్న బిక్కి క ృష?, డాక్టర్ విమల సాహితీ వ్యవస్థాపకులు జెల్ది విద్యాధర రావు, సినీ గేయ రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.కొప్పుల ప్రసాద్ క ృషిని నంద్యాల పుర ప్రముఖులు, న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, శాస్త్రవేత్త రవీంద్రనాథ్, డాక్టర్ రవిక ృష?, డాక్టర్ ఉదయ్ శంకర్, డాక్టర్ సహదేవుడు, అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర తదితర సాహితీవేత్తలు, పండితులు అభినందించారు.

# కొత్త ఏడాదికి స్వాగతం





హొళగుంద పల్లె వెలుగు జనవరి01

ఆలూరులో నూతన సంవత్సర వేడుకలు గురువారం కోలాహలంగా సాగాయి. వివిధ శాఖల అధికారులు కూడా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించగా కార్యాలయాలు కళకళలాడాయి. ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ వారి నివాసంలో ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జహల్లి ముల్లా నేబిరసూల్, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి కార్యకర్తలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు తాయప్ప, వడ్డే వీరేష్, మోహన్, సునీల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

శుక్రవారం 02-01-2026


## నూతన సంవత్సరం అందరికి సంతోషం నింపాలి : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ఈ నూతన 2026 వ సంవత్సరం అందరి కుటుంబాలలో సంతోషం నింపాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం కర్నూలు బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగ ృహంలో 2026 వ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల, పాణ్యం, శ్రీశైలం, నందికొట్కూరు, డోన్, బనగానపల్లె నియోజకవర్గాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో గజ మాలలు, అందమైన పూల బొక్కేలు, వివిధ రకాల పండ్లతో తరలివచ్చి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివ ృద్ధి బాటలో పయనించాలని, సీఎం చంద్రబాబుతో రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని, ఈ ఏడాది అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.?

## కర్నూలు జిల్లా ప్రజలకు, మీడియాకు, పోలీసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్









**-యువత నూతన సంవత్సర వేడుకలలో అత్యుత్సాహంతో రోడ్డు ప్రమాదాలకు గురికావద్దు .**

**-అందరూ బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచన.**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

2026 నూతన సంవత్సర సందరరేగా గురువారం రాత్రి కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయం బి కొండారెడ్డి బురుజు వద్ద కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా,సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.యువత నూతన సంవత్సర వేడుకలలో అత్యుత్సాహంతో రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, క ృష?మోహ న్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్, కర్నూల్ పట్టణ సిఐలు పాల్గొన్నారు.

## కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు.

**-నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రవి క ృష?.**

**-డాక్టర్ రవి క ృష? ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వివిధ రంగాల వ్యక్తులు.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంగ్ల నూతన సంవత్సరాది పురస్కరించుకుని గురువారం స్థానిక కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయానికి వచ్చిన వారికి మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, సుంకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు,వివిధ క్రీడా సంఘాలకు అధ్యక్షులు గా సేవలందిస్తున్న డాక్టర్ రవి క ృష? ఈ సందరరేగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026వ సంవత్సరంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు చేయూతనివ్వమని, క్రీడలను ప్రోత్సహించమని, కళ లను ఆదరించమని కోరారు. వైద్యులు,ఉపాధ్యాయులు, పాత్రికేయులు,దివ్యాంగులు, క్రీడాకారులు, కళాకారులు,వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు, ఐఎంఏ, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,వీధి వ్యాపారస్తుల సంఘం,టీవీ టెక్నీషియన్స్ సంఘం,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు డాక్టర్ రవి క ృష?ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం రోజున తుడుముల దిన్నెలో విషాదం







**-పిల్లలను పోషించలేక ఈ ఘాతుకానికి పాల్పడ్డ తండ్రి**

**-ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపి తండ్రి సురేంద్ర ఆత్మహత్య**

**-నూతన సంవత్సరం రోజున గ్రామంలో విషాదం**


ఆళ్లగడ్డ (ఉయ్యాలవాడ): ప్రతినిధి

జనవరి 1 పల్లె వెలుగు నూతన సంవత్సరము రోజున విషాద చోటుచేసుకుంది.. ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో తండ్రి తన ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి చంపి ఆపై తాను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి ఎస్సై రామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఉయ్యాలవాడ మండలం తుడుముల దిన్నె గ్రామానికి చెందిన వేములపాటి సురేంద్ర (34) తన ముగ్గురు పిల్లలు కావ్య శ్రీ (7), జ్ఞానేశ్వరి (4), సూర్యగగన్ (2) లకు విష ఇచ్చి చంపాడు. అనంతరం తాను కూడా చీరతో ఉరి వేసుకొని మ ృతి చెందాడు. గురువారం ఉదయం సురేంద్ర తల్లి ఇంట్లోకి వెళ్లి చూడగా ముగ్గురు పిల్లలు, కుమారుడు చనిపోయి ఉండడంతో విషయాన్ని పోలీసులకు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే సిఐ బి వి రమణ, ఎస్సై రామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆగస్టు 16వ తేదీన సురేంద్ర భార్య మహేశ్వరి అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకుంది. అప్పటినుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్న సురేంద్ర గురువారం తన ముగ్గురు పిల్లలను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భార్య మరణం, ఆర్థిక సమస్యలు తదితర కారణాలతోనే సురేంద్ర తన ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి చంపినట్లు స్థానికులు భావిస్తున్నారు. కాగా ఈ సంఘటనతో గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. సురేంద్ర అన్న నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు.

## జనసంద్రమైన గోవిందరెడ్డి నగర్ -పార్టీ అధికారంలోకి వచ్చే వరకు విశ్రమించం - ఎంఎల్సీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల, జనవరి 01( పల్లె వెలుగు)

2026 క్రొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా పట్టణంలోని గోవిందరెడ్డి నగర్ లో వున్న ఎంఎల్సీ గోవిందరెడ్డి స్వగ ృహం వైఎస్ఆర్సీపి నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో కిటకిటలాడి పోయింది. నియోజవర్గంలోని పలు గ్రామాలనుంచి, పంచాయితీలనుంచి వచ్చిన వైఎస్ఆర్సీపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తమ అభిమాన నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు బారులు తీరారు. అభిమానులు, కార్యకర్తలు గజమాలలు, బొకేలు, శాలువాలు, పూల మాలలు తీసుకువచ్చి తమ అభిమాన నాయకునికి వేసి తమ అభిమానాన్ని, స్వామి భక్తిని చాటుకున్నారు. అభిమానులతో, కార్యకర్తలతో, నాయకులతో ఆ వీధి రహదారి జన సంద్రాన్ని తలపించింది. డ్రమ్ముల జోరు, టపాసుల మోత, జిందాబాద్ లతో వీధి మొత్తం దద్దరిల్లిపోయింది. కేక్ కట్ చేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన తన అభిమాన ప్రజలకు ఎంఎల్సీ గోవిందరెడ్డి నాన్ వెజ్ టిఫిన్ అందించారు. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీని బలోపేతం చేసే దిశగా అందరూ క ృషి చేయాలన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యేవరకు విశ్రమించబోమని అన్నారు. పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.



పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పోరుమామిళ్ల: జనవరి 01 (పల్లె వెలుగు )

కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. అనంతరం పార్టీ కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగాలని, మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజల నమ్మకాన్ని పొందేలా సేవా కార్యక్రమాలు చేపట్టి పార్టీని బలంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో యువతను, మహిళలను ఎక్కువగా పార్టీలోకి ఆకర్షించి, ప్రజల మధ్య నిరంతరం ఉండేలా కార్యక్రమాలు రూపొందించాలని నిర?యించారు. నూతన సంవత్సరం పార్టీకి శుభారంభంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి విజయలక్ష్మి, , కోటపాటి. వెంకటేష్, నగిరి. రమణయ్య, రామ్మోహన్, వెంకటసుబ్బయ్య, జనసేన నాయకులు, బిజెపి నాయకులు,



తదితరులు పాల్గొన్నారు.

# శివరామకృష? విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శివరామకృష? విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను కరస్పాండెంట్ మల్లెల శీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శీను మాట్లాడుతూ..ఈ వేడుకలు పాఠశాలలో కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, లక్ష్యాలు నెరవేరాలని, విద్యార్థులు విద్యారంగంలో రాణించాలన్నారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కానాల విజయ శేఖర్ రెడ్డి నివాసములో ఘనంగా నూతన సంవత్సర 2026 వేడుకలు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక కానాల విజయ్ శేఖర్ రెడ్డి నివాసములో గురువారం నూతన సంవత్సర వేడుకలతో సందడిగా మారింది. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కానాల ప్రజలు, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎం విజయ శేఖర్ రెడ్డి, ఎం జగదీశ్వర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా ఎం విజయ శేఖర్ రెడ్డిని, ఎం జగదీశ్వర్ రెడ్డిని కానాల ప్రజలు వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కానాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ,సయ్యద్ కరీం బాషా, ఎం ఎం డి రఫీ, పిట్ట వెంకటేశ్వర గౌడ్, పిడి హుశేని, అబ్దుల్లాపురం నూర్ భాషా, నాగన్న, వైసీపీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు, పాల్గొని వారిని దృశ్యాలతో , పూల గజమాలతో సత్కరించారు. ఎం విజయ శేఖర్ రెడ్డి నివాసం వద్ద జనసందోహంగా మారింది.

# నంద్యాల మంత్రి ఫరూక్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర 2026 వేడుకలు.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయం గురువారం నూతన సంవత్సర వేడుకలతో సందడిగా మారింది. 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలు, టిడిపి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో పాటు, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని, నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని అభిమానులు, కార్యకర్తలు కలిసి పూలమాలలు, శాలువాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొనడంతో క్యాంపు కార్యాలయం జనసందోహంగా మారింది.

# నల్లమలలో నాలుగు విడతలుగా పులుల గణన





## -అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్

మహానంది, పల్లె వెలుగు

నల్లమల అడవిలో పులుల గణన నాలుగు విడతలుగా జరుగు తున్నట్లు అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ బి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం మహానంది పర్యావరణ కేంద్రంలో పర్యావరణ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మహానంది పుణ్యక్షేత్రానికి భక్తులు, విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తున్న సందరరేగా ఇన్ని రోజులుగా మూతపడిన పర్యావరణ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించి అటవి సంరక్షణ పైన అడవులు ,వన్యప్రాణుల పైన అవగాహన కల్పించేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు పర్యావరణ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించినట్టు తెలిపారు. నాలుగు విడుతలుగా జరుగుతున్న పులుల గణన మొదటి విడత పూర్తయిందని, రెండవ విడత కెమెరాలలో బంధించబడిన డేటాను సాఫ్ట్వేర్ ద్వారా చూడడం జరుగుతుందన్నారు. మూడవ విడత జనవరి మూడో తారీకు నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. రెండు డివిజన్లుగా విభజించి ఆత్మకూరు -నంద్యాల 35 రోజులు మార్కాపురం- గిద్దలూరు 35 రోజులు కెమెరాలను బిగించి వన్యప్రాణుల లెక్కింపు నిర్వహించడంజరుగుతుందన్నారు. ఆ కెమెరాలలో బంది కాబడిన డేటాను సాఫ్ట్వేర్ పరంగా వన్యప్రాణుల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశస్థాయిలో ఈ లెక్కింపు జరుగుతుందని, ఇవన్నీ నాలుగో విడతగా పరిశీలించడం జరుగుతుందన్నారు.అక్కడ పరిశీలించిన అనంతరం ఢిల్లీలోని వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారు నిర్ధారించి ప్రకటించడం జరుగుతుందన్నారు. వచ్చే వేసవికాలంలో అడవులను అగ్ని ప్రమాదం నుండి రక్షించేందుకు నాలుగు డివిజన్లలోని 2500 కి.మీ. ల దూరం వరకు ఈనెల 15-20 ఫైర్లైన్స్ ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. అడవిలోకి వెళ్లేవారి వద్ద ఉన్న అగ్గిపెట్టెలను, అగ్నిని పుట్టించే ఎలాంటి వస్తువులున్నా వాటిని మా సిబ్బంది స్వాధీనం చేసుకుంటారన్నారు. వీటి ద్వారా అడవులను అగ్నిప్రమాదం నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఎక్కడ అగ్ని ప్రమాదాలు జరిగినా అవి ఫారెస్ట్ సర్వేఆఫ్ ఇండియా నుంచి సెన్సార్ శాటిలైట్ ద్వారా మాకు సమాచారాలు అందగానే అగ్ని ప్రమాదం జరిగే ప్రదేశాన్ని గుర్తించి అధికారులు వేగవంతంగా అక్కడికి చేరుకొని నివారిస్తారన్నారు. అడవుల వన్యప్రాణుల రక్షణకు ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముందుగా మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల, ఆటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా నంద్యాల, చలమ, అటవీ రేంజ్ ఆఫీసర్లు జడేన్ జాహ్, ఉదయ్ దీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ క్రీడాకారిణి పబ్బతి చిన్మయి శ్రేయ మరో సంచలనం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ లో ఆంధ్రప్రదేశ్ తరఫున మొట్టమొదటి సారిగా పతకం సాధించిన చిన్మయి శ్రేయ. 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ లో సత్తా చాటిన నంద్యాల ముద్దుబిడ్డ.ఏషియన్ గేమ్స్ ఫెన్సింగ్ లో సత్తా చాటి రాయలసీమలోనే మొట్ట మొదటిసారిగా భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి నంద్యాల పేరును దశ దిశల వ్యాప్తి చేసిన ఫెన్సింగ్ క్రీడాకారిని నంద్యాల ముద్దుబిడ్డ పబ్బతి చిన్మయి శ్రేయ 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ అండర్ 17 బాలికల విభాగంలో మంగళవారం మూడవ స్థానంలో నిలిచి ఫెన్సింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరఫున మొట్టమొదటి పతకం సాధించి సంచలనం సృష్టించింది. మహారాష్ట్రలో గత 5 రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లా క్రీడా విభాగం తరఫున పాల్గొని పశ్చిమబెంగాల్ క్రీడాకారిణి లపై విజయం సాధించింది. అనంతరం గోవా, ఐ బి ఎస్ ఎస్ ఓ, తెలంగాణ రాష్ట్రాల పై ఫెన్సింగ్ క్రీడలో విజయం సాధించింది. ఆంధ్ర ప్రదేశ్ కు మొట్ట మొదటిసారి గా ఫెన్సింగ్ క్రీడలో పతకం సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలో తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యింది. ఈ సందరరేగా పట్టణంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, క్రీడాకారులు, చిన్మయి శ్రేయ కు అభినందనలు తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 02-01-2026

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



గూడూరు పల్లెవెలుగు జనవరి 1

అస్లాం సేన ఆధ్వర్యంలో వైసిపి జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు మరియు గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పిఎన్ అస్లాంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వేడుకలు ఘనంగా నిర్వహించారు నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని భారీ గజమాలతో పురవీధుల గుండా ఊరేగించి స్థానిక అస్లాం కాంప్లెక్స్ లో నగర పంచాయతీ వైస్ చైర్మన్ అస్లాం కు గజమాల వేసి కేక్ కట్ చేసి ఒకరినొకరు తిను పించుకున్నారు అనంతరం ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఒకరినొకరు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో రెండవ వై చైర్మన్ లక్ష్మన్న కౌన్సిలర్లు ఖలీల్ భాషా డ్రైవర్ మద్దిలేటి నంద కిషోర్ టీచర్ కిషోర్ కో ఆప్షన్ నెంబర్ మదర్ సాబ్ వైకాపా నాయకులు పత్తి రంగడు జింకల నాగరాజు సత్యాలు ప్రభాకర్ టక్కు మధు పాముల శివ పాముల రంగన్న రత్నం సింగనిగిరి శీల రేవుల వెంకటేశ్వర్లు జులపాల శ్రీకాంత్ ముజీబ్ హబీబ్ ఇటికల షేక్షావలి సెల్ షాప్ అలీమ్ మౌలాలి ఖయ్యూం కోడిగుడ్ల రహీం రహమతుల్లా రసీదు బొజుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వధువుకు పసుపు కుంకుమ అందజేత

–జనసేన నాయకులు మారెడ్డి రామయ్య




మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం బుక్కాపురం పంచాయితీ మజారా పుట్టుపల్లె గ్రామంలో జనసేన పార్టీ తరపున నూతన వధువుకు పసుపు కుంకుమలు అందజేసినట్లు మండల జనసేన పార్టీ నాయకులు మారెడ్డి రామయ్య తెలిపారు. గురువారం వధువు కుటుంబ సభ్యుల సమక్షంలో తన సోంత నిధులతో పసుపు కుంకుమలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కొల్లి జైపాల్, కొల్లి దేవరాజు, దిమ్ము మధు,దిమ్ము అశోక్, మిద్దె ఖాదర్, కొల్లి రాహూల్, కొల్లి తిరుపాలు, జూటూరు శ్రీను, సుంకరి హరి, సంగా శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిసాన్ సెల్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు.



మహానంది, పల్లె వెలుగు

వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత్ రెడ్డితో కేక్ కట్ చేయించి, నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం.. వారు మాట్లాడుతూ.. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్ లు గన్యా నాయక్, సభావాత్ రమేష్ నాయక్ శీరీష వెంకటేష్, అన్వర్ పాషా, కేస మల్ల అనూష క ృష?,వార్డు సభ్యులు కిష్టాల్, పార్టీ సీనియర్ నాయకులు ఎండి హామీద్, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, ముదిగొండ రమేష్, బడక రామక ృష? ,నాగేష్ గౌడ్, కడారి శ్రీనివాస్, ఈదులపల్లి శ్రీనివాస్, చందు నాయక్, సక్రునాయక్, మరియు ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహంలో నూతన సంవత్సర వేడుకలు

### – విద్యార్థులతో కేక్ కట్ చేసిన ఆర్డీవో ఏ. చంద్రమోహన్







బద్వేల్, జనవరి 1( పల్లె వెలుగు)

వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గ ృహంలో నూతన సంవత్సర వేడుకలను బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఏ. చంద్రమోహన్ గారు విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించి, అనంతరం డివిజనల్ సిబ్బంది ద్వారా స్వీట్లు, పండ్లు, ఫలహారాలను విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో గారు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో పాటు మంచి ఆరోగ్య అలవాట్లు పాటిస్తూ విద్యను అభ్యసించాలని, చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వాకమల నరసింహారెడ్డి, ఏఎస్డబ్ల్యూఓ షైక్ హైఫా, హాస్టల్ వార్డెన్లు సుభాష్ చంద్ర, మధుసూదన్ రెడ్డి, లక్ష్మీదేవి, ఇతర అధికారులు మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఘనంగా 2026 నూతన సంవత్సరం వేడుకలు



–బుట్టా రేణుక కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సవ వాతావరణం,,,,,





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 1

ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక కార్యాలయం నందు 2026 నూతన సంవత్సరం వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ నూతన సంవత్సరం వేడుకల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ , పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ గజమాలాలతో బుట్టా ప్రతుల్ ని, బుట్టా శివ నీలకంఠ ని ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, యువత భాగస్వామ్యం, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం అంతటా ఐక్యత, అనుబంధం, ఉత్సాహం వెల్లివిరిసిన ద ృశ్యాలతో ఎమ్మిగనూరు రాజకీయ వేదికపై కొత్త సంవత్సరానికి శుభారంభం చేసినట్లుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి, 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు









ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 1

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఇంటి వద్ద 2026 నూతన సంవత్సర వేడుకలు సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు అనధికారులు వ్యాపారస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు బొక్కేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఈ ఏడాది సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## స్నేహితులతో పందెం కాసి ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఇంటర్ విద్యార్థి




పల్లె వెలుగు జనవరి 1

యాభై రూపాయల పందెం కోసం పెన్ను మింగిన విద్యార్థి.మూడేళ్ల తర్వాత తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిక. విషయం బయటపెట్టిన స్నేహితులు.. నిర్ధారించిన వైద్యులు. గుంటూరు జీజీహెచ్‌లో ఆపరేషన్ లేకుండా ఎండోస్కోపీ ద్వారా పెన్ను వెలికితీత. కేవలం రూ.50 పందెం కోసం ఓ విద్యార్థి చేసిన పని అతడి ప్రాణాల మీదకు తెచ్చింది. తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు పెన్ను మింగేయగా.. అది మూడేళ్లపాటు కడుపులోనే ఉండిపోయింది. తాజాగా తీవ్రమైన కడుపునొప్పి రావడంతో గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్) వైద్యులు అత్యాధునిక విధానంలో పెన్నును వెలికితీసి ప్రాణాపాయం తప్పించారు. అసలేం జరిగిందంటే..! గుంటూరులోని కొత్తపేటకు చెందిన శ్రీనివాసరావు, లక్ష్మీ సుజాత దంపతుల కుమారుడు మురళీక ృష? ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మూడేళ్ల క్రితం అంటే తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలో స్నేహితులతో సరదాగా రూ.50 పందెం కాసి ఓ పెన్నును మింగేశాడు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు అతనికి ఎలాంటి ఆరోగ్య సమస్య రాలేదు. అయితే, తల్లిదండ్రులకు చెబితే తిడతారన్న భయంతో ఆ విషయాన్ని దాచిపెట్టాడు.గత ఏడాది కాలంగా అప్పుడప్పుడు కడుపునొప్పి వస్తున్నా మందులతో సరిపెట్టుకున్నాడు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# బిజెపి నాయకులు దేశాయి గురురాజ్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు









**నందవరం పల్లె వెలుగు జనవరి 1**

నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మిగనూరు అసెంబ్లి నందవరం మండలకేంద్రం దేశాయ్ నెట్వర్క్ మరియు బిజెపి కార్యలయంలో బిజెపి నేత గురురాజ్ దేశాయ్ కి రాత్రివేళలో కూడ అభిమానులు, కార్యకర్తల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయటం విశేషం. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియొజకవర్గం నుండి చిలకలడోణ, వగరూరు, నందవరం మండలం నుండి నాగలదిన్నె, చిన్నకొత్తిలి మరియు గురజాల గ్రామాల బిజెపి సినియర్ నాయకులు మరియు ఎమ్మిగనూరు మండలం నుండి తిమ్మాపురం, పార్లపల్లి మరియు కూలురు గ్రామము నుండి అభిమానులు పాల్గొన్నారు.

# బలిజ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా.. శ్రీనివాసులు.

**వెల్దండ జనవరి 01 పల్లె వెలుగు దినపత్రిక:**



రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రచార కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బొమ్మిశెట్టి శ్రీనివాసులు నియమితులయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొండ వీరన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా కేంచ వీరన్న, ప్రధాన కార్యదర్శిగా రాజేష్ కుమార్, కోశాధికారిగా శంకర్ తో పాటు జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా దేవరశెట్టి విశ్వనాథం, పోలె వీరేశం, గౌరవ సలహాదారు శాంతి వీరభద్రయాలను ఎన్నుకున్నారు. సందరరేగా వారు మాట్లాడుతూ.. లింగ బలిజ సంఘం తరపున లింగాయత్ సమస్యలపై ముందుకు వెళ్తామని తెలిపారు .

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి: -కలెక్టర్

**పల్లె వెలుగు జనవరి 1**

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయి లో చివరి వ్యక్తి వరకు అందేలా ఉద్యోగులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాక్షించారు. ఉద్యోగులు గత సంవత్సరం ఎలా విధులు నిర్వర్తించారో ఈ నూతన సంవత్సరం ఎలా విధులు నిర్వర్తించాలో సింహలోకనం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి అవగాహన తెచ్చుకొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా పథకానికి అర్హతలను బట్టి లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి ప్రారంభించిన సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలనూ అధికారులు అందరూ కలిసికట్టుగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ఉద్యోగులందరూ కలిసికట్టుగా ఒక టీం లాగా ఏర్పడి పథకం యొక్క ఆశయాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వాటికి తక్షణమే పరిష్కరిస్తే మన ప్రాంతం అభివ ృద్ధి చెందుతుందని అన్నారు.శాఖల అధికారులు, సిబ్బంది ఆలోచనలను ఆచరణలోకి తీసుకొచ్చేలా కార్యచరణ రూపొందించుకోని గందరగోళం లేకుండా సరైన ద ృష్టి తో ముందుకెళ్లాలని సమాజంలో అన్ని వర్గాల వారిని సమానంగా గుర్తించాలని కోరారు.విధులు అలసత్వంలో గాని,లక్ష్యాన్ని చేరుకునే విషయంలో గాని ఏమైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.పరిపాలనలో ఉద్యోగులే బలం, బలగమని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఉద్యోగులు హార్డ్ వర్క్ చేసుకుంటూ అదనపు సమయం కేటాయించాలని అన్నారు.భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా బలపడిందని అలాగే రైజింగ్ తెలంగాణ 2047 లో భాగంగా సూర్యాపేట జిల్లాను ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా ఉద్యోగులు క ృషిచేసి



ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్యోగ భాద్యతతో పాటు ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.

**-రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

జనవరి 2026 మాసాన్ని రోడ్డు భద్రత మాసంగా గుర్తించడం జరిగిందని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని కలెక్టరేట్ కార్యాలయంలో రెండు వారాలపాటు హెల్మెట్ లేకపోతే ప్రవేశం లేదని తదుపరి జరిమానా కూడా విధించడం జరుగుతుది కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించాలని కోరారు. తదుపరి వివిధ సంఘాల చే తయారు చేయబడిన డైరీలు, క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జెడ్పి డిప్యూటీ సీఈవో శిరీష, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఆర్డీవోలు సూర్యనారాయణ, శ్రీనివాసులు, వేణుమాధవ్, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

# నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామ యవనస్తులు



**నందవరం పల్లె వెలుగు జనవరి 1**

నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఘనంగా జరిగాయి పిల్లలు పెద్దలు గ్రామ కలసి సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించాలని వారు తెలిపారు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాస్టర్ పురుషోత్తం, యువరాజ్, మహిళలు చిన్నారులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

# ఈసీతో జనసేన ప్రతినిధుల భేటీ..ఎన్నికల సంస్కరణలపై కీలక సూచనలు

**-ఎన్నికల సంస్కరణలపై ఈసీతో జనసేన ప్రతినిధుల భేటీ**
**-ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో చర్చలు**
**-పార్టీల నుంచి సూచనలు స్వీకరిస్తున్న ఎన్నికల సంఘం**
**-గతంలో పలు సూచనలు చేసిన టీడీపీ**
**-ఓటర్ల జాబితా తనిఖీకి ఏఐ వాడాలని టీడీపీ ప్రతిపాదన**

**పల్లె వెలుగు జనవరి 1**

దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాజకీయ పార్టీలతో జరుపుతున్న సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా, గురువారం జనసేన పార్టీ ప్రతినిధుల బ ృందం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైంది.

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఈ సమావేశంలో పాల్గొన్నారు. జనసేన తరఫున పార్టీ ప్రతినిధులు ఇ. ప్రతాప్ కుమార్, ఆర్.ఎం.వి. సుమంత్ హాజరై, ఎన్నికల సంస్కరణలపై తమ పార్టీ తరఫున పలు సూచనలు అందజేశారు. అయితే, ఈసీకి సమర్పించిన ప్రతిపాదనల వివరాలను జనసేన పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేత ృత్వంలోని జనసేన, రాష్ట్రంలో టీడీపీ నేత ృత్వంలోని అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనల పరిధిలోనే ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు, దేశంలోని గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీల నుంచి ఈసీ సూచనలు స్వీకరిస్తోంది. 2025 మార్చిలోనే ఈ ప్రక్రియను ప్రారంభించిన ఎన్నికల సంఘం, అన్ని పార్టీల అధ్యక్షులు, సీనియర్ నేతలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర?యించింది. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులతో పార్టీలు మరింత చురుకుగా పనిచేయాలని కూడా ఈసీ కోరుతోంది. ఇదే క్రమంలో, గత ఏడాది జులైలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతినిధుల బ ృందం కూడా ఈసీని కలిసి తమ సూచనలను సమర్పించింది. ఓటర్ల జాబితాలో పారదర్శకత,




కచ్చితత్వాన్ని పెంచేందుకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పర్యవేక్షణలో ఏటా థర్డ్-పార్టీ ఆడిట్ నిర్వహించాలని టీడీపీ ఆనాడు ప్రతిపాదించింది. జాబితాలోని అవకతవకలను గుర్తించేందుకు ఇది దోహదపడుతుందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ముందుగానే ప్రారంభించాలని కోరింది. అంతేకాకుండా, ఓటరు పేరును జాబితా నుంచి తొలగించాల్సి వస్తే, సరైన కారణాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేయాలని, సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునే అవకాశం కల్పించాలని టీడీపీ స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా నిర్వహణలో నకిలీలు, వలస వెళ్లిన వారు, మరణించిన వారి వివరాలను రియల్ టైంలో గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత టూల్స్‌ను వినియోగించాలని కూడా సూచించింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న టీడీపీ తరఫున, పార్లమెంటరీ పార్టీ నేత లావు క ృష? దేవరాయలు ఈ సూచనల లేఖను సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అందజేశారు. తాజాగా టీడీపీ మిత్రపక్షమైన జనసేన కూడా తమ వంతు ప్రతిపాదనలు అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నూతన సంవత్సరం శుభాకాంక్షలు వైయస్సార్ నాయకులు కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి కి కె.ఆర్ సత్య రెడ్డికి గ్రామస్తులు శుభాకాంక్షలు





**నందవరం పల్లె వెలుగు జనవరి 1**

నందవరం మండలంలో కనకవీడు వైయస్సార్ నాయకులు కేఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి కి కే,ఆర్ సత్య రెడ్డికి భాస్కర్ రెడ్డి నరసింహులు, స్వామి దాసు విజయరాజు బొబ్బిలి పులి ప్రభుదాసు జయరాజు అడివి రాముడు మత్తయి చంద్రబాబు నాయుడు పెద్ద ఈరన్న పవన్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 02-01-2026

## బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు శుభవార్త...

## దేశవ్యాప్తంగా ఉచిత వైఫై కాలింగ్ సేవలు




పల్లె వెలుగు జనవరి 1

జనవరి 1 నుంచి వైఫై కాలింగ్ సేవలను ప్రారంభించిన బీఎస్ఎన్ఎల్. ఇక ఇండోర్ ప్రాంతాల్లో, బేస్‌మెంట్‌లలో సిగ్నల్ కష్టాలకు చెక్. ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా ఉచితంగా వైఫై కాలింగ్ సేవలు. ప్రత్యేక యాప్ అవసరం లేకుండానే నేరుగా ఫోన్ డయలర్ నుంచి కాల్స్. నెట్‌వర్క్ ఆధునికీకరణలో భాగంగా బీఎస్ఎన్ఎల్ కీలక ముందడుగు.ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తమ కస్టమర్ల కోసం కీలకమైన సేవను అందుబాటులోకి తెచ్చింది. జనవరి 1 నుంచి దేశవ్యాప్తంగా వాయిస్ ఓవర్ వైఫై సేవలను ప్రారంభించింది. ఈ సేవలు బీఎస్ఎన్ఎల్ కస్టమర్లందరికీ ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండానే అందుబాటులో ఉంటాయి. మొబైల్ సిగ్నల్ బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించేందుకు ఈ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. మొబైల్ సిగ్నల్ సరిగా లేని బేస్‌మెంట్‌లు, బహుళ అంతస్తుల భవనాల లోపలి భాగాలు, మారుమూల ప్రాంతాల్లో స్పష్టమైన వాయిస్ కాల్స్ అందించడమే ఈ టెక్నాలజీ ప్రధాన లక్ష్యం. వినియోగదారులు తమకు అందుబాటులో ఉన్న బీఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ లేదా ఇతర ఏదేని వైఫై నెట్‌వర్క్‌ను ఉపయోగించి, తమ ఫోన్‌లోని సాధారణ డయలర్ నుంచే నేరుగా కాల్స్ చేసుకోవచ్చు. దీనికోసం ప్రత్యేకంగా ఎలాంటి యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌ను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగానే ఈ వాయిస్ ఓవర్ వైఫై సేవలను తీసుకొచ్చినట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "దేశవ్యాప్తంగా, ముఖ్యంగా సరైన సేవలు లేని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీని మెరుగుపరచడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు" అని పేర్కొంది. ఈ సేవలను పొందడానికి వాయిస్ ఓవర్ వైఫైకి సపోర్ట్ చేసే స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుంది. ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి 'వైఫై కాలింగ్' ఆప్షన్‌ను ఎనేబుల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కొత్త సేవతో బీఎస్ఎన్ఎల్ కూడా జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియా వంటి ప్రైవేట్ టెల్కోల సరసన చేరినట్లయింది.

## న్యూ ఇయర్ వేళ, మద్యం మత్తులో పోలీసులకు చుక్కలు చూపించిన యువకుడు

-నిన్న రాత్రి నగర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

-నాంపల్లి పోలీసులకు విచిత్ర అనుభవం




పల్లె వెలుగు జనవరి 1

తన బైక్ తనకు ఇవ్వాలంటూ తలకు గోడకేసి బాదుకున్న యువకుడు. పోలీసు అధికారి ఎంతగా సర్ది చెప్పినా ఏడుస్తూ ముప్పుతిప్పలు పెట్టిన యువకుడు. నూతన సంవత్సరం సందరరేగా నిన్న రాత్రి హైదరాబాద్ నగర వ్యాప్తంగా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులకు ఒక విచిత్రమైన అనుభవం ఎదురైంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక యువకుడు పోలీసులపైనే దౌర్జన్యానికి దిగాడు. మద్యం సేవించి వచ్చిన అతను తన బైక్‌ను తిరిగి ఇవ్వాలని పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. తన బైక్ తనకు ఇప్పించాలని తలను గోడకేసి బాదుకున్నాడు. బైక్ తాళం చెవి ఇవ్వాలని, లేకపోతే తనకు కోపం వస్తోందని పోలీసులతో అన్నాడు. ఒక పోలీసు అధికారి కాళ్లపై పడ్డాడు. మీ తండ్రి పేరేమిటని అడిగితే, బైక్ సీటుపై చేయితో గట్టిగా కొడుతూ సమాధానం దాటవేశాడు. ట్రాఫిక్ పోలీసులు ఎంత నచ్చజెప్పినా వినకుండా ఏడుస్తూ వారిని ముప్పుతిప్పలు పెట్టాడు.

# తనకు ప్రధాని ఆశీస్సులున్నాయంటూ ఈ-మెయిల్స్... కేసు నమోదు చేసిన సీబీఐ

-ప్రధాని మోదీ పేరును దుర్వినియోగం చేసిన దిల్లీ వాసిపై సీబీఐ కేసు

-యుద్ధ విమాన ఇంజిన్ల తయారీకి ప్రధాని ఆశీస్సులున్నాయని ప్రచారం

-ఇస్రో, డీఆర్‌డీవో, హెచ్‌ఏఎల్ వంటి సంస్థలకు ఈ-మెయిల్స్ పంపిన నిందితుడు

-ప్రధానమంత్రి కార్యాలయం ఫిర్యాదుతో రంగంలోకి దిగిన దర్యాప్తు సంస్థ




పల్లె వెలుగు జనవరి 1

తనకు ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు ఉన్నాయని, స్వదేశీ యుద్ధ విమానాల ఇంజిన్ల తయారీలో సహాయం చేస్తానని చెప్పి పలు రక్షణ, పరిశోధన సంస్థలకు ఈ-మెయిల్స్ పంపిన వ్యక్తిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కేసు నమోదు చేసింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకుంది.వివరాల్లోకి వెళితే, దిల్లీలోని వసంత్ కుంజ్ ప్రాంతానికి చెందిన నిశిత్ కోహ్లీ అనే వ్యక్తి ఈ వ్యవహారానికి పాల్పడినట్లు సీబీఐ గుర్తించింది. నిందితుడు 2024 అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య కాలంలో డీఆర్‌డీవో, ఇస్రో, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్) వంటి కీలక సంస్థలతో పాటు అమెరికాలోని పెంటగాన్‌కు చెందిన ఓ నేవీ అధికారికి కూడా ఈ-మెయిల్స్ పంపాడు. ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా తన అర్హతలను ధ్రువీకరించారని, ఈ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ ఆశీర్వాదం ఉందని ఆ మెయిల్స్‌లో పేర్కొన్నాడు. ఈ ఈ-మెయిల్స్‌ను గుర్తించిన పీఎంఓ అధికారులు, ప్రధాని పేరును వ్యక్తిగత, వ ృత్తిపరమైన ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని భావించి సీబీఐకి ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సీబీఐ, నిందితుడిపై భారతీయ న్యాయ సంహిత (%దీచీూ%), ఐటీ చట్టంలోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఈ చర్యల వెనుక నిందితుడి అసలు ఉద్దేశాలను తెలుసుకునే పనిలో అధికారులు ఉన్నారు.

# మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు: సీఎం రేవంత్ రెడ్డి

-రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్

-గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ

-కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్

'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం

-జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం




పల్లె వెలుగు జనవరి 1

తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపం ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా క ృషా? జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర?యం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల క ృషా? జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు. రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామా. వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల ద ృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బ ృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'క ృషా?, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును స ృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు.జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "క ృషా?, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం... డిసెంబరులో భారీ వసూళ్లు




పల్లె వెలుగు జనవరి 1

2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు. 2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వ ృద్ధి నమోదు. పన్ను రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ పెరిగిన వసూళ్లు .ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వ ృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం: ఏపీ మంత్రి ఆనం

-తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
-కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
-చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
-ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ




పల్లె వెలుగు జనవరి 1
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేత ృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ఏమన్నారంటే...!ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంవోయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంవోయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా రాలేదు" అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంవోయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

# ఎయిరిండియా పైలెట్ వద్ద మద్యం వాసన... కెనడాలో నిర్బంధించిన అధికారులు




కెనడాలో మద్యం వాసనతో పట్టుబడ్డ ఎయిరిండియా పైలట్. బ్రీత్ ఎనలైజర్ టెస్టులో విఫలం కావడంతో అదుపులోకి తీసుకున్న అధికారులు. వాంకోవర్ నుంచి ఢిల్లీ రావాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యం. విచారణ పూర్తయ్యే వరకు పైలట్‌ను విధుల నుంచి తొలగించిన ఎయిరిండియా. ఎయిరిండియాకు చెందిన ఓ పైలట్ కెనడాలో అధికారులకు పట్టుబడ్డాడు. అతని నుంచి మద్యం వాసన వస్తుండటంతో వాంకోవర్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన కారణంగా ఢిల్లీకి బయలుదేరాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యమైంది.వివరాల్లోకి వెళితే, డిసెంబర్ 23న క్రిస్మస్ సమయంలో ఈ ఘటన జరిగింది. వాంకోవర్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన 186 విమాన పైలట్, విధులకు హాజరయ్యే ముందు అతడి వద్ద మద్యం వాసన వచ్చింది. దీన్ని గమనించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది, వెంటనే కెనడా అధికారులకు సమాచారం అందించారు. వారు సదరు పైలట్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్టు నిర్వహించగా, అందులో అతను విఫలమయ్యాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.ఈ ఘటనపై ఎయిరిండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "డిసెంబర్ 23న వాంకోవర్-ఢిల్లీ విమానం (186) ఆలస్యమైంది. విమానం బయలుదేరడానికి ముందు, పైలట్ ఫిట్‌నెస్‌పై కెనడా అధికారులు ఆందోళన వ్యక్తం చేయడంతో అతడిని విమానం నుంచి దించేశాం. భద్రతా నిబంధనల ప్రకారం వెంటనే మరో పైలట్‌ను ఏర్పాటు చేశాం. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని తెలిపింది. స్థానిక అధికారుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యేంత వరకు సదరు పైలట్‌ను ఫ్లయింగ్ డ్యూటీల నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించింది. నిబంధనల ఉల్లంఘనపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తామని, విచారణలో దోషిగా తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ పునరుద్ఘాటించింది.

# సింహాచలం పులిహోర ప్రసాదంలో నత్త... కుట్ర అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

-సింహాచలం పులిహోరలో నత్త ఉందంటూ దంపతుల ఆరోపణ
-సోషల్ మీడియాలో వీడియో పెట్టడంతో రాజుకున్న వివాదం




పల్లె వెలుగు జనవరి 1
ఆలయ ప్రతిష‘ దెబ్బతీసే కుట్రగా అనుమానిస్తున్న ఆలయ వర్గాలు. దుష్ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు. దంపతులను విచారించి, నిజానిజాలు తేలుస్తామన్న పోలీసులు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో విక్రయించే పులిహోర ప్రసాదంలో నత్త వచ్చిందంటూ ఓ జంట సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో తీవ్ర వివాదానికి దారితీసింది. ఇది ఆలయ ప్రతిష‘ను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా చేసిన కుట్ర అని ఆరోపిస్తూ ఆలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల ఆలయాన్ని సందర్శించిన దంపతులు పులిహోర ప్యాకెట్ కొనుగోలు చేశారు. ప్యాకెట్ తెరిచిన తర్వాత అందులో ఓ చిన్న నత్త కనిపించిందని, దీనిపై సిబ్బందికి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదని ఆరోపిస్తూ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ఈ వీడియో వేగంగా వైరల్ కావడంతో భక్తుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ ఆరోపణలను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎన్. సుజాత తీవ్రంగా ఖండించారు. ఇది ఆలయంపై దుష్ప్రచారం చేసే కుట్రలో భాగమేనని ఆమె అన్నారు. "వంటశాలలో అత్యధునిక యంత్రాలతో పులిహోర తయారు చేస్తాం. ఒకవేళ అందులో నత్త పడితే దాని గుల్ల నలిగిపోతుంది. కానీ, వీడియోలో నత్త చెక్కుచెదరకుండా ఉంది. ప్రసాదం కొన్న తర్వాత బయట ఎవరైనా దాన్ని అందులో వేసి ఉండవచ్చు" అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఆ రోజు 15 వేలకు పైగా పులిహోర ప్యాకెట్లు విక్రయించగా, మరెక్కడా ఇలాంటి ఫిర్యాదు రాలేదని ఆమె స్పష్టం చేశారు. ఆలయ వర్గాల ఫిర్యాదు మేరకు గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వీడియో పోస్ట్ చేసిన వారి ఉద్దేశాన్ని, దాని ప్రామాణికతను పరిశీలిస్తున్నామని తెలిపారు. వంటశాలలోని సీసీటీవీ ఫుటేజీని, ప్రసాదం తయారీ ప్రక్రియను సమీక్షిస్తున్నామని, త్వరలోనే ఆ దంపతులను విచారణకు పిలుస్తామని పోలీసులు వెల్లడించారు.

# భారత్-బంగ్లాదేశ్ సంబంధాలు, పాకిస్థాన్‌తో యుద్ధంపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు




పల్లె వెలుగు జనవరి 1
భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు మరింత దిగజారకూడదన్న అసదుద్దీన్
బంగ్లాదేశ్ స్థిరత్వం భారత్‌కు, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు ఎంతో కీలకం వ్యాఖ్య. భారత్, పాక్ యుద్ధంపై చైనా చేసిన వ్యాఖ్యలను ఖండించాలన్న అసదుద్దీన్
భారత్, బంగ్లాదేశ్ సంబంధాలపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారకూడదని తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు. భారతదేశ భద్రతకు, ముఖ్యంగా ఈశాన్య ప్రాంతం కోసం బంగ్లాదేశ్ స్థిరత్వం అత్యంత ముఖ్యమని అన్నారు. బంగ్లాదేశ్‌తో సత్సంబంధాలను పునరుద్ధరించడం ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వానికి నిజమైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో కొన్ని శక్తులు అరాచకంగా మారాయని అన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా మరణం తర్వాత మన విదేశాంగ మంత్రి జైశంకర్ అక్కడకి వెళ్లారని గుర్తు చేశారు. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొన్న అంశంపై అసదుద్దీన్ ఒవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఇండో-పాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర ప్రభుత్వం గట్టిగా బదులు ఇవ్వాలని అన్నారు. మన దేశ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదని అన్నారు. ఆపరేషన్ సిందూర్ వేళ ఇండో-పాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఆయన అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో ఖండించాలని అన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకేస్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయతిస్తోందని అన్నారు.

# ఎల్ఓసీలో పాకిస్థాన్ డ్రోన్ కలకలం.. జారవిడిచిన సామగ్రిని స్వాధీనం చేసుకున్న సైన్యం




పల్లె వెలుగు జనవరి 1
నూతన సంవత్సరం వేళ భారత గగనతలంలోకి ప్రవేశించిన డ్రోన్. ఐఈడీ, మాదక ద్రవ్యాలు జారవిడిచిన డ్రోన్. నియంత్రణ రేఖ వెంబడి గాలింపు చర్యలు చేపట్టిన సైన్యం. జమ్ము కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంబడి అనుమానిత పాకిస్థాన్ డ్రోన్ కదలికను గుర్తించిన భద్రతా దళాలు గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. నూతన సంవత్సరం వేళ నియంత్రణ రేఖ వెంబడి పాక్ డ్రోన్ కలకలం స ృష్టించింది. భారత గగనతలంలోకి ప్రవేశించి ఐఈడీ, మాదక ద్రవ్యాలను జారవిడిచింది. భద్రతా దళాలు ఆ ప్రాంతం నుంచి ఆ ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నాయి. మీడియా కథనాల ప్రకారం, పూంఛ్ సెక్టారులోని నియంత్రణ రేఖ వెంబడి ఈ ఘటన చోటు చేసుకుంది. ఖాదీ కర్మదా ప్రాంతంలోకి పాకిస్థాన్ డ్రోన్ చొరబడి, ఐదు నిమిషాలు అక్కడే చక్కర్లు కొట్టింది. ఈ క్రమంలోనే ఐఈడీ మందుగుండు సామగ్రి, డ్రగ్స్‌ను జారవిడిచింది. డ్రోన్ కదలికలను గుర్తించిన వెంటనే భద్రతా సిబ్బంది, జారవిడిచిన సామగ్రిని స్వాధీనం చేసుకుంది. ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందా అనే కోణంలో పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో పాక్ మద్దతున్న ఉగ్రవాద గ్రూపులు జమ్ము కశ్మీర్‌లో దాడికి ప్లాన్ చేశాయని గతంలో నిఘా వర్గాలు హెచ్చరించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో భారత సైన్యం, పోలీసులతో కలిసి నియంత్రణ రేఖ వెంబడి గాలింపు చర్యలు చేపట్టింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శుక్రవారం 02-01-2026

## 'సన్‌రైజ్ స్టేట్' నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు.. అరకు వీడియో షేర్ చేసిన సీఎం

-2026 తొలి సూర్యోదయం వీడియోను పంచుకున్న సీఎం చంద్రబాబు

-అల్లూరి జిల్లా అరకు లోయ నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు




పల్లె వెలుగు జనవరి 1

'సన్‌రైజ్ స్టేట్'గా ఏపీ బ్రాండింగ్‌ను మరోసారి చాటిచెప్పిన సీఎం. సోషల్ మీడియాలో వీడియోకు నెటిజన్ల నుంచి విశేష స్పందన. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా సీఎం పోస్ట్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. జనవరి 1వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రఖ్యాత అరకు లోయలో ఉదయించిన తొలి సూర్యోదయం వీడియోను ఆయన సామాజిక మాధ్యమ వేదిక '%శ%'లో పంచుకున్నారు. ఈ అదుతేమైన ద ృశ్యాలతో పాటు, రాష్ట్రాన్ని 'సన్‌రైజ్ స్టేట్'గా అభివరి?స్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొగమంచు కప్పిన కొండల నడుమ నుంచి బంగారు వర?ంలో ఉదయిస్తున్న సూర్యుడి ద ృశ్యాలు ఈ వీడియోలో కనువిందు చేశాయి. పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే ఈ వీడియోకు వేలాది వ్యూస్ రావడంతో పాటు, నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రానికి ప్రక ృతి ప్రసాదించిన అదుతే కానుకగా పలువురు కామెంట్లు చేశారు. తూర్పు కనుమలలో నెలకొని ఉన్న అరకు లోయ కాఫీ తోటలు, గిరిజన సంస్కృతి, ఉత్కంఠభరితమైన ప్రక ృతి ద ృశ్యాలకు ప్రసిద్ధి. దేశంలోనే తొలి సూర్యోదయం పడే రాష్ట్రాల్లో ఒకటి కావడంతో పాటు, ఆర్థిక పునరుజ్జీవం, అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను 'సన్‌రైజ్ స్టేట్'గా ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పోస్ట్ ఈ బ్రాండింగ్‌ను మరోసారి బలోపేతం చేసింది. ఈ పోస్ట్‌పై స్పందించిన నెటిజన్లు, అరకు అందాలను మరింతగా ప్రచారం చేసేందుకు ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించాలని సూచించారు. మరికొందరు తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో తాము చూసిన సూర్యోదయ అనుభవాలను పంచుకున్నారు. దేశవ్యాప్తంగా అయోధ్య, గువాహటి వంటి ప్రాంతాల నుంచి కూడా తొలి సూర్యోదయం వీడియోలు షేర్ అయిన నేపథ్యంలో, ఏపీ సీఎం పోస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.?

## హైదరాబాద్‌లో న్యూ ఇయర్ 'కిక్కు'.. నగరంలో రికార్డు స్థాయిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు




పల్లె వెలుగు జనవరి 1

హైదరాబాద్‌లో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు. పోలీసుల ఆంక్షలు బేఖాతర్ చేసిన మందుబాబులు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 1198 మందిపై కేసుల నమోదు. తెల్లవారుజాము వరకు తనిఖీలు.. భారీగా వాహనాల సీజ్. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ భాగ్యనగర వాసులు అర్ధరాత్రి వేళ గ్రాండ్‌గా సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ జోష్‌లో యువత ఆడిపాడి సందడి చేశారు. అయితే, సంబరాల పేరుతో నిబంధనలు ఉల్లంఘించిన మందుబాబులకు పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, అర్ధరాత్రి వేళ రోడ్లపై అనవసరంగా తిరగవద్దని పోలీసులు ముందుగానే హెచ్చరించినప్పటికీ, చాలామంది ఈ ఆంక్షలను బేఖాతర్ చేశారు. దీంతో పోలీసులు నగరవ్యాప్తంగా విస్త ృత తనిఖీలు చేపట్టారు. న్యూ ఇయర్ సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో పోలీసులు భారీ ఎత్తున డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డు స్థాయిలో కేసులు నమోదయ్యాయి. కేవలం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే ఒక్క రాత్రికే 1,198 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన వారి వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# కొత్త సంవత్సరం వేడుకల వేళ టిప్ గా రూ.501... డెలివరీ బాయ్ ఎమోషనల్ స్పందన




పల్లె వెలుగు జనవరి 1

న్యూ ఇయర్ వేళ డెలివరీ ఏజెంట్‌కు రూ.501 టిప్ ఇచ్చిన కస్టమర్. ఆలస్యంగా డెలివరీ చేసినా కస్టమర్ చూపిన దయ. "పెట్రోల్ ఖర్చులకు డబ్బులొచ్చాయి" అంటూ డెలివరీ బాయ్ భావోద్వేగ రిప్లై. సోషల్ మీడియాలో వైరల్ అయిన వాట్సాప్ చాట్. గిగ్ వర్కర్ల కష్టాలను తెలియజేస్తున్న ఘటనగా నెటిజన్ల ప్రశంసలు. న్యూ ఇయర్ వేడుకల వేళ ఓ ఫుడ్ డెలివరీ బాయ్ కి కస్టమర్ ఇచ్చిన భారీ టిప్, దానికి ఆ యువకుడు ఇచ్చిన భావోద్వేగపూరిత సమాధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన గిగ్ వర్కర్ల కష్టాలను, చిన్నపాటి దయ చూపడం వల్ల కలిగే గొప్ప ప్రభావాన్ని తెలియజేస్తోంది. వివరాల్లోకి వెళితే, డిసెంబర్ 31 రాత్రి ఓ కస్టమర్ 'ఈట్‌క్లబ్' యాప్‌లో ఫుడ్ ఆర్డర్ చేశారు. రాత్రి 8:34 గంటలకు చేసిన ఆర్డర్, సుమారు గంటన్నర ఆలస్యంగా రాత్రి 10 గంటలకు డెలివరీ అయింది. డెలివరీ చేసిన బిట్టు అనే యువకుడు, తనకు ఇంకా 30 ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయంటూ తీవ్ర ఒత్తిడి నడుమ చెప్పాడు. అందరూ కొత్త సంవత్సర వేడుకల్లో ఉన్నప్పుడు, బిట్టు నవ్వుతూ తన పని తాను చేసుకుపోవడం చూసి కస్టమర్ చలించిపోయాడు. అతనికి మంచి నీళ్లు ఇచ్చి, కాసేపు విశ్రాంతి తీసుకోమని సూచించాడు. ఆ తర్వాత డెలివరీ బాయ్ బిట్టు అక్కడ్నించి వెళ్లిపోయాడు. అయితే, ఆ కస్టమర్ సదరు ఫుడ్ యాప్ నుంచి బిట్టు నంబర్ తీసుకుని, యూపీఐ ద్వారా రూ.501 టిప్‌గా పంపాడు. "హ్యాపీ న్యూ ఇయర్, ఇది మీ కుటుంబానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా" అని మెసేజ్ పెట్టాడు. దీనికి బిట్టు వాట్సాప్‌లో స్పందిస్తూ, "వెరీ వెరీ థాంక్ యు సో మచ్ సర్, ముఝే పెట్రోల్ కే లియే పైసా హెూ గయా" (సార్, చాలా చాలా ధన్యవాదాలు. పెట్రోల్ కు డబ్బులు లేని సమయంలో... మీరు పంపిన డబ్బుతో నాకు పెట్రోల్ ఖర్చు తీరిపోతుంది) అని రిప్లై ఇచ్చాడు. ఈ చాట్‌ను కస్టమర్ 'ఎక్స్' లో పోస్ట్ చేస్తూ, "ఈ రైడర్లు మన హీరోలు. మన జీవితాలను సులభతరం చేస్తారు. ఏ పనీ చిన్నది కాదు" అని రాసుకొచ్చారు.

# ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు




పల్లె వెలుగు జనవరి 1

భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు. రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం. వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం. భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ-టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన -357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన -358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ ' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది. మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# డిసెంబర్‌లో సరికొత్త రికార్డు స ృష్టించిన యూపీఐ లావాదేవీలు




పల్లె వెలుగు జనవరి 1

డిసెంబర్ నెలలో 21.63 బిలియన్ యూపీఐ లావాదేవీల నమోదు. గత ఏడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 29 శాతం వ ృద్ధి. డిసెంబర్‌లో రూ.27.97 లక్షల కోట్ల విలువైన యూపీఐ పేమెంట్స్. పెరుగుతున్న చిన్న మొత్తాల చెల్లింపులు, క్యూఆర్ కోడ్ వినియోగం. దేశంలో డిజిటల్ చెల్లింపుల హవా అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వినియోగంలో భారత్ సరికొత్త రికార్డులను స ృష్టిస్తోంది. తాజాగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. డిసెంబర్ నెలలో యూపీఐ లావాదేవీలు భారీగా పెరిగాయి. ఒక్క డిసెంబర్‌లోనే ఏకంగా 21.63 బిలియన్ లావాదేవీలు జరగగా, వాటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే లావాదేవీల సంఖ్య 29 శాతం, విలువ పరంగా 20 శాతం వ ృద్ధి సాధించడం విశేషం. నవంబర్ నెలతో పోల్చినా డిసెంబర్‌లో వ ృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబర్‌లో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా, సంఖ్య పరంగా చూస్తే రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. మరోవైపు ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ (ఐఎంపీఎస్) లావాదేవీలు కూడా పెరిగాయి. డిసెంబర్‌లో రూ.6.62 లక్షల కోట్ల విలువైన ఐఎంపీఎస్ లావాదేవీలు జరిగాయి. దేశవ్యాప్తంగా పెరిగిన క్యూఆర్ కోడ్ వినియోగం ఇక, క్యూఆర్ కోడ్ వినియోగం దేశవ్యాప్తంగా విస్త ృతంగా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా రిపోర్ట్ ప్రకారం.. దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపీఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. కిరాణా షాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో స్కాన్ అండ్ పే విధానం సర్వసాధారణమైపోయింది. వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీల కంటే, వ్యక్తులు దుకాణాలకు చెల్లించే లావాదేవీలే ఎక్కువగా జరుగుతున్నాయి. సగటు లావాదేవీ పరిమాణం (టికెట్ సైజ్) రూ.1,363 నుంచి రూ.1,262కు తగ్గడం వల్ల చిన్న చిన్న అవసరాలకు కూడా జనం యూపీఐనే వాడుతున్నారని స్పష్టమవుతోంది. భారత్ డిజిటల్ పవర్ హౌస్‌గా మారడంలో ఈ గణాంకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

# తాజ్ జీవీకే నుంచి టాటా గ్రూప్ నిష్క్రమణ.. రూ.592 కోట్లకు విక్రయం




పల్లె వెలుగు జనవరి 1

తాజ్ జీవీకేలో తనకున్న 25.52 శాతం వాటాను విక్రయించిన ఐహెచ్‌సీఎల్. ప్రమోటర్ గ్రూప్‌నకు చెందిన షాలినీ భూపాల్‌కు విక్రయించిన ఐహెచ్‌సీఎల్. 1.60 కోట్ల షేర్లను ఒక్కోటి రూ.370 ధరతో మొత్తం రూ.592 కోట్లకు విక్రయం. తాజ్ చైన్ ఆఫ్ హెూటల్స్‌ను నిర్వహిస్తున్న టాటా గ్రూప్ సంస్థ ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్), తాజ్ జీవీకే హెూటల్స్ అండ్ రిసార్ట్స్‌లో తనకున్న మొత్తం వాటాను విక్రయించింది. తాజ్ జీవీకే హెూటల్స్ నుంచి టాటా గ్రూప్ పూర్తిగా వైదొలగడంతో ఆతిథ్య రంగంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఒక ప్రతిష్ఠాత్మక భాగస్వామ్యం ముగిసింది. తాజ్ జీవీకేలో తనకున్న 25.52 శాతం వాటాను ప్రమోటర్ గ్రూప్‌నకు చెందిన షాలినీ భూపాల్‌కు విక్రయించినట్లు ఐహెచ్‌సీఎల్ తెలిపింది. 1.60 కోట్ల షేర్లను ఒక్కోటి రూ.370 ధరతో మొత్తం రూ.592 కోట్లకు విక్రయించింది. దీని ఫలితంగా తాజ్ జీవీకేలో జీవీకే-భూపాల్ కుటుంబ వాటా 49 శాతం నుంచి 74.99 శాతానికి పెరిగింది. దీంతో వారికి పూర్తి యాజమాన్య హక్కులు లభించాయి. బోర్డులోని ఐహెచ్‌సీఎల్ నామినేటెడ్ డైరెక్టర్లందరూ రాజీనామా చేశారు. వాటాల విక్రయం నేపథ్యంలో 2011 నాటి షేర్ హెూల్డర్స్ ఒప్పందం, 2007 నాటి ట్రేడ్‌మార్క్ లైసెన్స్ ఒప్పందం రద్దయ్యాయి.

## ‘ధురంధర్’ చిత్రానికి కేంద్రం షాక్

**–రణ్‌వీర్ సింగ్ ధురంధర్ చిత్రంలో కీలక మార్పులు**





కేంద్రం ఆదేశాలతో ‘బలోచ్’ పదం మ్యూట్. నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శితమవుతున్న కొత్త వెర్షన్.పాకిస్థాన్ ఉగ్రవాద మూలాల నేపథ్యంలో సాగే కథాంశం. భారీ తారాగణంతో ఈ ఏడాది హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచిన చిత్రం.బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘ధురంధర్’ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రంగా రికార్డు స ృష్టించిన ఈ సినిమాను, కొన్ని కీలక మార్పులతో ఇవాళ థియేటర్లలో రీ-రిలీజ్ చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు చిత్రంలో వివాదాస్పదంగా మారే అవకాశం ఉన్న ‘బలోచ్’ అనే పదాన్ని మ్యూట్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కొన్ని పదాలను, డైలాగులను తొలగించాలని కేంద్రం చిత్ర బ ృందానికి సూచించింది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్లు నిన్న (డిసెంబర్ 31) దేశవ్యాప్తంగా ఉన్న థియేటర్ యాజమాన్యాలకు ఈ-మెయిల్స్ పంపారు. పాత ప్రింట్ స్థానంలో మార్పులు చేసిన కొత్త డిజిటల్ సినిమా ప్యాకేజీని డౌన్‌లోడ్ చేసుకుని, జనవరి 1 నుంచి ప్రదర్శించాలని కోరారు. ఇందులో రెండు పదాలను మ్యూట్ చేయగా, ఒక డైలాగ్‌ను మార్చారు. మ్యూట్ చేసిన పదాల్లో ఒకటి పాకిస్థాన్‌కు సంబంధించిన ‘బలోచ్’ కాగా, రెండో పదం, మార్చిన డైలాగ్ వివరాలు ఇంకా తెలియరాలేదు. ‘ఉరి: ది సర్జికల్ స్ట్రైక్’ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం పాకిస్థాన్ సామాజిక ఘర్షణలు, ఉగ్రవాదానికి, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉన్న సంబంధాల నేపథ్యంలో సాగుతుంది. ఇందులో రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, అక్షయ్ ఖన్నా, ఆర్.మాధవన్, సంజయ్ దత్ వంటి భారీ తారాగణం నటించింది. ఈ కథ వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన కల్పిత గాథ అని సెన్సార్ బోర్డు ఇప్పటికే స్పష్టం చేసింది. రాజకీయ, సామాజిక సున్నితత్వం ద ృష్ట్యా కేంద్రం ఈ తాజా మార్పులను సూచించినట్లు తెలుస్తోంది.

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు ‘ది రాజా సాబ్’ న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్ట్

**‘ది రాజా సాబ్’ నుంచి ‘రాజే యువరాజే’ అంటూ సాగే ఫుల్ సాంగ్ విడుదల**

**–జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా మూవీ గ్రాండ్ రిలీజ్**





డార్లింగ్ కెరీర్‌లోనే తొలి హారర్ ఫాంటసీ చిత్రం. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ప్రతిషా‘త్మక చిత్రం ‘ది రాజా సాబ్’. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విడుదలకు మరో ఎనిమిది రోజుల సమయం మాత్రమే ఉండటంతో చిత్ర బ ృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నూతన సంవత్సరం సందర్భంగా ప్రభాస్ అభిమానులకు చిత్ర యూనిట్ ఓ మ్యూజికల్ సర్ ప్రైజ్ ఇచ్చింది. క్రిస్మస్ సందర్భంగా ప్రోమోతో ఆకట్టుకున్న ‘రాజే యువరాజే’ పాట ఫుల్ లిరికల్ వీడియోను న్యూ ఇయర్ గిఫ్ట్‌గా మేకర్స్ తాజాగా విడుదల చేశారు. “రాజే యువరాజే.. కొలిచేటి తొలి ప్రేమికుడే.. నడిపించేది అతడే” అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ వినసొంపుగా ఉంది. తమన్ స్వరపరిచిన ఈ ట్యూన్ చాలా ఫ్రెష్‌గా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇండియాలోనే బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించిన్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇది డార్లింగ్ కెరీర్‌లోనే ఇది తొలి హారర్ జోనర్ చిత్రం కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, బ్రహ్మానందం, సముద్రఖని వంటి భారీ తారాగణం నటించింది. ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా దర్శకుడు మారుతి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద రికార్డులు స ృష్టించడం ఖాయమని చిత్ర బ ృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## తొలిసారిగా నటుడిగా కెమెరా ముందుకు వస్తున్న ఏఆర్ రెహ్మాన్... ఎవరి సినిమాలోనో తెలుసా?




ప్రభుదేవా హీరోగా తెరకెక్కుతున్న ‘మూన్‌వాక్’ చిత్రం. ఈ సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తున్న ఏఆర్ రెహమాన్. కోపమున్న యువ దర్శకుడి పాత్రలో కనిపించనున్న ఆస్కార్ విన్నర్. సినిమాలోని మొత్తం 5 పాటలను స్వయంగా పాడిన రెహమాన్. 2026 మే నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ తన అభిమానులకు భారీ సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. దశాబ్దాలుగా తన సంగీతంతో కోట్లాది మందిని ఉర్రూతలూగించిన ఆయన, ఇప్పుడు వెండితెరపై నటుడిగా ఆరంగేట్రం చేస్తున్నారు. ప్రభుదేవా ప్రధాన పాత్రలో మనోజ్ ఎన్.ఎస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘మూన్‌వాక్’ చిత్రంలో రెహమాన్ నటించనున్నారు. బిహైండ్‌వుడ్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన క్యారెక్టర్ పోస్టర్లు తాజాగా విడుదలై ఆసక్తిని రేపుతున్నాయి. విశేషమేమిటంటే.. ఈ చిత్రంలో రెహమాన్ సంగీత దర్శకుడిగా కాకుండా, ఒక కల్పిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన ఇందులో ఓ ‘కోపమున్న యువ దర్శకుడి’ పాత్రను పోషిస్తున్నట్లు చిత్ర బ ృందం వెల్లడించింది. అంతేకాకుండా, తన కెరీర్లో తొలిసారిగా ఈ సినిమాలోని మొత్తం ఐదు పాటలను రెహమానే స్వయంగా పాడటం మరో విశేషం. ఈ సందర్భంగా దర్శకుడు మనోజ్ ఎన్.ఎస్ మాట్లాడుతూ.. “ప్రభుదేవా, ఏఆర్ రెహమాన్‌లతో కలిసి ‘మయిలే’ అనే పాటను షూట్ చేయడం అదుతేమైన అనుభవం. ఈ పాటలో రెహమాన్ సార్ కనిపిస్తారు. ఆ తర్వాత నేను చెప్పిన కథ నచ్చడంతో ఆయన సినిమాలో ఒక పూర్తి స్థాయి సన్నివేశంలో నటించడానికి ఒప్పుకున్నారు. ఇది ప్రేక్షకులకు కచ్చితంగా సర్ ప్రైజ్ ఇస్తుంది” అని తెలిపారు. ఇక ఈ చిత్రంలో ప్రభుదేవా ‘బాబుట్టి’ అనే యువ కొరియోగ్రాఫర్ పాత్రలో నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ యోగి బాబు ఏకంగా మూడు విభిన్న పాత్రల్లో (కవరిమాన్ నారాయణన్, ఆట్టుక్కాల్ అళగు రాజా, దుబాయ్ మాథ్యూ) కనిపించనున్నారు. వీరితో పాటు అర్జున్ అశోక్, అజు వర్గీస్, రెడిన్ కింగ్స్ లే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2026 మే నెలలో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

## ప్రభాస్ పెళ్లయిన 12 గంటల తర్వాత నా పెళ్లి: నవీన్ పొలిశెట్టి




ప్రభాస్‌ను ఉటంకిస్తూ తన పెళ్లిపై నవీన్ తనదైన స్టైల్లో సమాధానం ‘అనగనగా ఒక రాజు’ చిత్రంతో సరికొత్త పాత్రలో కనిపించబోతున్న నవీన్. మెగాస్టార్ చిరంజీవితో పోటీ లేదని స్పష్టీకరణ. టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పొలిశెట్టి మరోసారి తన టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యాడు. ఆయన హీరోగా, మీనాక్షి చౌదరి కథానాయికగా కల్యాణ్ శంకర్ తెరకెక్కించిన ‘అనగనగా ఒక రాజు’ చిత్రం ఈ సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార వేడుకలో నవీన్ తన పెళ్లి నుంచి కెరీర్ స్ట్రగుల్స్ వరకు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. సోషల్ మీడియాలో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండే నవీన్ పెళ్లి అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన అదిరిపోయే పంచ్ ఇచ్చాడు. “ప్రభాస్ అన్నయ్య పెళ్లి చేసుకున్న మరుసటి రోజే.. కరెక్ట్‌గా 12 గంటల తర్వాత నేను కూడా వివాహం చేసుకుంటా” అంటూ నవ్వులు పూయించాడు. వరుస హిట్లతో దూసుకుపోతున్న నవీన్.. ఈ చిత్రంలో తనను తాను కొత్తగా ఆవిష్కరించుకున్నట్లు తెలిపారు. “ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దగ్గర నుంచి ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’ వరకు నేను చేసిన ప్రతి పాత్ర భిన్నమైనదే. ఇప్పుడు ఈ సినిమాలో గోదావరి జిల్లాల వెటకారం కలగలిసిన కొత్త తరహా పాత్రలో కనిపిస్తా. ఇది చూస్తున్నప్పుడు నా పాత సినిమాలు ఏవీ మీకు గుర్తుకు రావు” అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతికి పెద్ద సినిమాల పోటీపై స్పందిస్తూ.. “మెగాస్టార్ చిరంజీవి మాలాంటి ఎందరో మధ్యతరగతి కుర్రాళ్లకు స్ఫూర్తి. ఆయన బాటలోనే మేము ఇక్కడి వరకు వచ్చాం. గురువుగారి సినిమాతో పాటు మా సినిమా రావడం ఒత్తిడిని కాదు, ఉత్సాహాన్ని ఇస్తుంది” అని చెప్పాడు. ముంబైలో పెళ్లిళ్లకు హోస్ట్‌గా పనిచేసిన గతాన్ని గుర్తు చేసుకుంటూ.. కష్టపడి పైకి వచ్చిన ప్రయాణమే తనను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టిందని నవీన్ పొలిశెట్టి భావోద్వేగానికి లోనయ్యాడు.

## త్రివిక్రమ్‌పై మరోసారి విరుచుకుపడ్డ పూనమ్ కౌర్!




త్రివిక్రమ్ శ్రీనివాస్ వీడియోపై పూనమ్ కౌర్ ఘాటు వ్యాఖ్యలు. మహిళలను మానసిక క్షోభకు గురిచేసే దుర్మార్గుడని ఆరోపణ. అలాంటి వారికి మీడియా మద్దతు ఇవ్వడం వల్లే వేధింపులు పెరుగుతున్నాయని కామెంట్. బాధ్యతారాహిత్యాన్ని ‘మా’ అసోసియేషన్ ప్రశ్నించడం లేదంటూ ఆవేదన. ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఉద్దేశించి నటి పూనమ్ కౌర్ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మహిళలకు తీవ్రమైన మానసిక క్షోభను మిగిల్చే ఒక “దుర్మార్గుడు” అని, ఎలాంటి పరిణామాలు ఎదుర్కోకుండా తప్పించుకోగలుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనికి కొన్ని మీడియా సంస్థలు, ‘మా’ (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) వంటి పరిశ్రమ సంఘాలు అండగా నిలవడమే కారణమని ఆమె ఆరోపించారు. డిసెంబర్ 30, 2025న ’లో ఆమె చేసిన ఈ పోస్ట్, టాలీవుడ్‌లో చాలాకాలంగా ఉన్న వివాదాన్ని మళ్ళీ తెరపైకి తెచ్చింది. 2001లో వచ్చిన ‘నువ్వు నాకు నచ్చావ్’ సినిమా రీ-రిలీజ్ ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడిన వీడియోపై పూనమ్ స్పందించారు. ఆ వీడియోలో త్రివిక్రమ్.. డబ్బు, కీర్తి కంటే గౌరవాన్ని తెచ్చిపెట్టే సినిమాల గురించి తాత్వికంగా మాట్లాడారు. దీనిపై స్పందిస్తూ పూనమ్ , “ఆయనో దుర్మార్గుడు. మహిళలను మానసిక క్షోభకు గురిచేసి ఏమీ ఎరగనట్టు వెళ్ళిపోగలడు. ఎందుకంటే మీలాంటి మీడియా సంస్థలు, ‘మా’ అసోసియేషన్ అతనికి మద్దతిస్తున్నాయి. అతని లాంటి వారిని జవాబుదారీ చేయకుండా వదిలేస్తున్నాయి,” అని పోస్ట్ చేశారు. ఇలాంటి వ్యక్తులు మహిళలను వేధిస్తూ వారిని మానసికంగా కుంగదీస్తున్నారని, చిన్న చిన్న విషయాలకు స్పందించే ‘మా’ అసోసియేషన్ ఇలాంటి తీవ్రమైన అన్యాయాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత కొన్నేళ్లుగా పూనమ్ కౌర్, త్రివిక్రమ్‌పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. త్రివిక్రమ్ చర్యల వల్లే తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితం కూడా దెబ్బతిన్నదని, వ ృత్తిపరంగా, రాజకీయంగా నష్టపోయానని ఆమె గతంలో పలుమార్లు ఆరోపించారు. త్రివిక్రమ్‌కు అత్యంత సన్నిహితుడైన నటుడు, రాజకీయ నాయకుడు పవన్ కల్యాణ్ గురించి కూడా ఆమె కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2024లో జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణల సమయంలో కూడా, తాను గతంలో త్రివిక్రమ్‌పై చేసిన ఫిర్యాదులను ‘మా’ అసోసియేషన్ పునఃపరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఇవేం పెళ్లిళ్లు .. ఇవెక్కడి దారుణాలు?: ‘బలగం’ మురళీధర్ గౌడ్!

**–పరిస్థితులు బాగోలేవన్న మురళీధర్ గౌడ్**

**పెళ్లిళ్లు నిలబడటం లేదంటూ ఆవేదన**

**పెద్దవాళ్లు లేకపోవడమే కారణమని వ్యాఖ్య**

**–మితిమీరిన స్వేఛ్ఛేపట్ల అసంత ృప్తి.**




‘బలగం’ సినిమాతో మరింత పాప్యులర్ అయిన నటుడు మురళీధర్ గౌడ్. కేరక్టర్ ఆర్టిస్టుగా ఇప్పుడు ఆయన చాలా బిజీ. తాజాగా ‘సిగ్నేచర్ స్టూడియోస్’కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి మాట్లాడారు. ముఖ్యంగా పెళ్లిళ్లు .. వైవాహిక జీవితాన్ని గురించి ఆయన స్పదించారు. ‘ఇప్పుడు సమాజంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. పెళ్లి చేసుకున్నవారు కొన్ని వారాల పాటు కలిసి ఉండటం కష్టమైపోతోంది” అని అన్నారు. ‘రీసెంటుగా నాకు బాగా తెలిసిన ఒక సంఘటన గురించి చెబుతున్నాను. అబ్బాయి - అమ్మాయి ఇద్దరూ బాగా చదువుకున్నవారు .. డబ్బున్న వారు కూడా. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెద్దవాళ్లు పెళ్లి చేశారు .. హనీమూన్ కి పంపించారు. కానీ అక్కడి నుంచి చెరో ఫ్లైట్ లో వాళ్లు ఎవరింటికి వాళ్లు వెళ్లిపోయారు. ఇక విడిపోకుండా .. వేరుగా వెళ్లిపోకుండా కలిసి ఉన్నట్టుగా కనిపించేవారి సంఖ్య కూడా చాలా ఎక్కువనే” అని అన్నారు. “భార్యాభర్తలు ఈ స్థాయిలో విడిపోవడానికి నాకు కనిపిస్తున్న ప్రధానమైన కారణం, ఇంట్లో పెద్దలు లేకపోవడమే. ఎప్పుడైతే ఇంట్లో పెద్దలు లేకపోవడం మొదలైందో .. ఇంటి దగ్గర ఉండి అడిగేవారు లేరో .. అప్పటి నుంచి పిల్లలకి పూర్తి స్వేఛ ేలభిస్తోంది. వాళ్ల ఆలోచనలకు అడ్డుకట్ట వేసేవారంటూ లేకుండా పోయారు. భయభక్తులు .. కట్టుబాట్లు చెప్పేవారు లేకుండా పోయారు. ఇక ఈ తరాన్ని చెడగొట్టడంలో ఫోన్ కూడా ముఖ్యమైన పాత్రనే పోషిస్తోంది” అని చెప్పారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శుక్రవారం 02-01-2026

(క్రీడావిభాగం)

# కొత్త సారథి అదృష్టం తెచ్చేనా?

ఢిల్లీ క్యాపిటల్స్గతేడాదిని భారత మహిళా క్రికెట్ జట్టు అదుతే విజయాలతో చిరస్మరణీయంగా ముగించింది. అంచనాలకు మించిన ఆటతీరుతో వన్డే వరల్డ్కప్ విజయంతో పాటు.....

**-మహిళల ప్రీమియర్ లీగ్ మరో 7 రోజుల్లో**




ఢిల్లీ క్యాపిటల్స్గతేడాదిని భారత మహిళా క్రికెట్ జట్టు అదుతే విజయాలతో చిరస్మరణీయంగా ముగించింది. అంచనాలకు మించిన ఆటతీరుతో వన్డే వరల్డ్కప్ విజయంతో పాటు ద్వైపాక్షిక సిరీస్ విజయాలతో తమ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసుకుంది. అటు ప్లేయర్లు సైతం ప్రత్యర్థి జట్లపై సూపర్ ఫామ్తో విరుచుకుపడ్డారు. ఇక వీరంతా తమ జోరును ఫ్రాంచైజీ క్రికెట్ వైపు మళ్లించే వేళ్కైంది. ఈనెల 9 నుంచి ఆరంభమయ్యే మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ కోసం తమ సహచరులపైనే సవాల్ విసిరేందుకు సిద్ధం కాబోతున్నారు. ఈ నేపథ్యంలో లీగ్లోని ఐదు జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ బలాబలాలపై ద ృష్టి సారిస్తే..ఇప్పటి వరకు జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్లో ముంబై ఇండియన్స్ రెండుసార్లు, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఓసారి విజేతగా నిలిచాయి. అయితే ఈ మూడుసార్లు తుది పోరులో వీరికి ప్రత్యర్థిగా నిలిచిన జట్టు మాత్రం ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్కటే కావడం గమ నార్హం. మెగ్ లానింగ్ నేత ృత్వంలో బరిలోకి దిగిన డీసీ ప్రతిసారీ ఫైనల్కు చేరింది. కానీ విజేతగా మాత్రం మారలేకపోయింది. ఈసారి జెమీమా రోడ్రిగ్స్ జట్టు అద ృ ష్టాన్ని మార్చాలనుకుంటోంది. వేలానికి ముందే లానింగ్ను విడుదల చేసిన డీసీ తిరిగి ఆమెను దక్కించు కోవడంలో విఫలమైంది. దీంతో ఆది నుంచీ జట్టుతో పా టే ఉన్న జెమీమాకు ఈసారి సారథ్య బాధ్యతలు అప్పగించింది. బ్యాటింగే బలం: ఎప్పటిలాగే డీసీ జట్టు బ్యాటింగ్ బలంతో ప్రత్యర్థి జట్లకు సవాల్ విసరనుంది. ఇటీవలి వన్డే వరల్డ్కప్లో భారత్ను విజేతగా నిలపడంతో జెమీమాతో పాటు ఓపెనర్ షఫాలీ వర్మ కూడా కీలకంగా నిలిచింది. ఈ ఇద్దరూ డీసీలోనే ఉండడం జట్టుకు సాను కూలాంశం. అలాగే శ్రీలంకతో ఇటీవల జరిగిన టీ20 సిరీస్లో ఈ ద్వయం ఫామ్ను చాటుకున్నారు. అలాగే షఫాలీకి తోడు మరో ఓపెనర్ లారా వోల్వార్ట్ పవర్ప్లేలో వేగంగా ఆడే సత్తావుంది. మారిజానా కాప్తో పాటు పేస్ ఆల్రౌండర్ చినెల్లె హెన్రీ చివర్లో భారీ షాట్లు ఆడగలదు. 16 ఏళ్ల బ్యాటర్ దియా యాదవ్ ఈసారి అందరి దృష్టిని ఆకర్షించనుంది. అంతేకాకుండా స్పిన్నర్ శ్రీచరణి మధ్య ఓవర్లలో రన్స్ను కట్టడి చేయడంతో పాటు వికెట్లు తీయగలగడం జట్టుకు లాభించేదే. సదర్లాండ్ దూరం: వ్యక్తిగత కారణాలతో ఈ సీజన్కు ఆల్రౌండర్ సదర్లాండ్ దూరం కావడం డీసీకి గట్టి దెబ్బే. రూ.2.2 కోట్లతో ఈసారి తనను జట్టు రిటైన్ చేసుకుంది. అలాగే గతేడాది సదర్లాండ్ ఏడు వికెట్లు తీసి జట్టును ఫైనల్కు చేర్చగలిగింది. తన స్థానంలో ఆసీస్కే చెందిన స్పిన్నర్ అలనా కింగ్ను తీసుకున్నారు. అలాగే జట్టు విదేశీ పేసర్లపైనే అతిగా ఆధారపడింది. ఒకవేళ సీనియర్లు గాయపడితే జట్టులోని దేశవాళీ ఆటగాళ్లు ఒత్తిడిని తట్టుకుని ప్రభావం చూపడం కష్టమే.

# ఫిఫా పండుగ



విశ్వవ్యాప్తంగా అతిపెద్ద క్రీడా సంబరమైన ఫుట్బాల్ ప్రపంచకప్ జరిగేది కూడా ఈ ఏడాదే....విశ్వవ్యాప్తంగా అతిపెద్ద క్రీడా సంబరమైన ఫుట్బాల్ ప్రపంచకప్ జరిగేది కూడా ఈ ఏడాదే. అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యమిస్తున్న ఈ మెగా కప్ లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో లాంటి స్టార్లకు కెరీర్లో చివరిదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టోర్నీ రసవత్తరంగా సాగే అవకాశముంది. ఏఎఫ్సీ మహిళల ఆసియా కప్ (మార్చి: ఆస్ట్రేలియా)బీ ఫిఫా పురుషుల ప్రపంచ కప్ (జూన్ 11- జులై 19: అమెరికా, కెనడా, మెక్సికో)బీ యూరోపియన్ చాంపియన్స్ లీగ్ ఫైనల్ (మే 30: బుడాపెస్ట్).

### 3, 4 తేదీల్లో టీమిండియా ఎంపిక



న్యూఢిల్లీ
న్యూజిలాండ్తో సిరీస్ ద్వారా కొత్త సంవత్సరంలో క్రికెట్కు భారత జట్టు ఆహ్వానం పలుకుతోంది. సిరీస్లో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20లలో భారత్-కివీస తలపడనున్నాయి... 3, 4 తేదీల్లో టీమిండియా ఎంపిక.

# కోహ్లీ కొత్త పోస్ట్కు లైక్ల వెల్లువ!



న్యూఢిల్లీ: విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు కొత్త సంవత్సరం వేడుకలను దుబాయ్లో ధూం..ధాం..గా జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో విరాట్ సోదరుడు వికాస్ కోహ్లీ, సోదరి భావనా కోహ్లీ ధింగార్.... విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు కొత్త సంవత్సరం వేడుకలను దుబాయ్లో ధూం..ధాం..గా జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో విరాట్ సోదరుడు వికాస్ కోహ్లీ, సోదరి భావనా కోహ్లీ ధింగార్, ఆమె భర్త, మేనల్లుడు ఆర్యవీర్ కోహ్లీతోపాటు కొద్దిమంది దగ్గరి స్నేహితులు పాల్గొన్నారు. ఈ సందరరేగా అనుష్కతో ఉన్న ఫొటోను కోహ్లీ ఇన్స్టాలో పోస్ట్ చేశాడు. కొత్త ఏడాదిలో విరాట్ పంచుకున్న ఈ తొలి పోస్ట్కు నాలుగు గంటల్లో ఏకంగా 50 లక్షల లైక్లు రావడం విశేషం. అంతకుముందు 'నా జీవిత వెలుగు అనుష్కశర్మతో కలిసి 2026లో అడుగుపెడుతున్నా' అంటూ ఇన్స్టాలో కోహ్లీ పోస్ట్ చేసిన 2025 చివరి పోస్ట్కు గంటలోపే 40 లక్షల లైక్లు వెల్లువెత్తాయి.

## సరికొత్త చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా క్రికెటర్.. తొలి ప్లేయర్గా రికార్డ్



ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ క్రిస్ లిన్ సరికొత్త చరిత్ర స ృష్టించాడు. బిగ్ బాష్ లీగ్(బీబీఎల్ 2025-26)లో 4000 పరుగుల మైలురాయిని తాకిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. బ్రిస్బేన్ హీట్తో నిన్న (డిసెంబర్ 31) జరిగిన మ్యాచ్లో ఈ ఘనత సాధించాడు . అతడు అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ క్రిస్ లిన్ సరికొత్త చరిత్ర స ృష్టించాడు. బిగ్ బాష్ లీగ్(బీబీఎల్ 2025-26)లో 4000 పరుగుల మైలురాయిని తాకిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. బ్రిస్బేన్ హీట్తో నిన్న (డిసెంబర్ 31) జరిగిన మ్యాచ్లో ఈ ఘనత సాధించాడు . అతడు అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున ఆడుతున్నాడు. బిగ్ బాష్ లీగ్ 2025-26 సీజన్ లో జరిగిన 17వ మ్యాచ్ లో క్రిస్ లిన్ ఈ మైలు రాయి అందుకున్నాడు. బ్రిస్బేన్ హీట్తో జరిగిన మ్యాచ్లో 41 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో 79 పరుగులు చేసిన లిన్ నాటౌట్ గా నిలిచాడు. ఈ మ్యాచ్ లో లిన్ 4000 వేల పరుగుల చారిత్రక మైలురాయిని అందుకోవడంతో పాటు అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించాడు. బిగ్ బాష్ లీగ్ కెరీర్లో 129 ఇన్నింగ్స్లు ఆడిన లిన్ 149.77 స్ట్రయిక్రేట్తో 32 అర్ధ శతకలు, ఒక సెంచరీ సాయంతో 4065 పరుగులు చేశాడు.

# ఆస్ట్రేలియా జట్టు ప్రకటన




టీ20 వరల్డ్ కప్ -2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఆయా దేశాలు టీ20 వరల్డ్ కప్ ఆడే తమ జట్టును ప్రకటిస్తున్నాయి. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు కూడా తమ జట్టును ప్రకటించింది. మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ బ ృందాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.టీ20 వరల్డ్ కప్ ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఆయా దేశాలు టీ20 వరల్డ్ కప్ ఆడే తమ జట్టును ప్రకటిస్తున్నాయి. ఇటీవలే బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు కూడా తమ జట్టును ప్రకటించింది. మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ బ ృందాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వెన్నెముక గాయం నుంచి కోలుకుంటున్న కమిన్స్, అడిలైడ్లో జరిగిన మూడో టెస్ట్లో మాత్రమే ఆడాడు. అతడికి జనవరి చివరి వారంలో స్కాన్ నిర్వహించనున్నారు. దాని ఫలితం ఆధారంగా ప్రపంచ కప్ ఆడే తుది జట్టులో అతడు భాగమవుతాడో.. లేదా తెలుస్తుంది. ఇదే సమయంలో సెలక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ పలు కీలక విషయాలను వెల్లడించాడు. గాయాల నుంచి కమిన్స్, హేజిల్వుడ్, డేవిడ్లు కోలుకుంటున్నారని తెలిపాడు. ఈ ముగ్గురూ టోర్నమెంట్ సమయానికి ఫిట్గా ఉంటారని అతడు విశ్వాసం వ్యక్తంచేశారు. ఇటీవల జరిగిన బిగ్బాష్ లీగ్ మ్యాచ్లో డేవిడ్ గ్రేడ్ టూ హామ్స్ట్రింగ్ గాయానికి గురైన సంగతి తెలిసిందే. అలాగే హేజిల్వుడ్ హామ్స్ట్రింగ్ గాయం తర్వాత చీలమండల నొప్పితో యాషెస్ సిరీస్ 2025-26కు దూరమయ్యాడు.

**-టీ20 వరల్డ్ కప్-2026 ఆస్ట్రేలియా జట్టు:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కానెల్లీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్వెల్, మ్యాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# ప్రపంచ కప్ తర్వాత వన్డేలు ఉండవేమో ?



చెన్నై:వన్డేల భవితవ్యంపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర ఆందోళన వ్యక్తంజేశాడు. 2027 వరల్డ్ కప్ తర్వాత అసలు 50 ఓవర్ల ఫార్మాట్ జరగకపోవచ్చునేమోనని అన్నాడు.. వన్డేల భవితవ్యంపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తీవ్ర ఆందోళన వ్యక్తంజేశాడు. 2027 వరల్డ్ కప్ తర్వాత అసలు 50 ఓవర్ల ఫార్మాట్ జరగకపోవచ్చునేమోనని అన్నాడు. అంతేకాదు భారత స్టార్ బ్యాటర్లు కోహ్లీ, రోహిత్ ఆ మెగా టోర్నీ తర్వాత రిటైర్ అయితే వన్డేలపై అభిమానులకు ఆసక్తి తగ్గిపోతుందని అభిప్రాయపడ్డాడు. టీ20 లీగ్ల ఆధిపత్యం, టెస్ట్ క్రికెట్కు క్రమంగా ఆదరణ పెరుగుతుండడం వన్డేల మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయని వివరించాడు. '2027 ప్రపంచ కప్ అనంతరం వన్డేలు కొనసాగడం అనుమానంగానే ఉంద'ని ఓ యూట్యూబ్ చానెల్ ఇంటర్వ్యూలో అశ్విన్ చెప్పాడు.

**-వరుస పెట్టి ప్రపంచ కప్లా?**

ఒకదాని వెంట ఒకటి జరుగుతున్న వరల్డ్ కప్ల వల్ల కూడా వన్డేలపై ఫ్యాన్స్కు ఆసక్తి తగ్గిపోతోందని అశ్విన్ పేర్కొన్నాడు. 'ఆదాయం కోసం ప్రతి ఏటా వరల్డ్ కప్లను షెడ్యూల్ చేస్తున్నారు. 2025లో చాంపియన్స్ ట్రోఫీ జరిగింది. మహిళల వన్డే వరల్డ్ కప్ను నిర్వహించారు. 2026లో పురుషులు, మహిళల టీ20 వరల్డ్ కప్లు జరుగుతున్నాయి. కానీ ఫిఫాను చూడండి. ప్రపంచ కప్ను నాలుగేళ్లకోసారి జరుపుతోంది. అందుకే ఫిఫా వరల్డ్ కప్నకు అంత ప్రత్యేకత ఉంటోంది. కానీ క్రికెట్లో ఎన్నో ద్వైపాక్షిక సిరీసలు, ఎన్నో ఫార్మాట్లు, లెక్కలేనని ప్రపంచ కప్లు. ఇవన్నీ ఆటపై అభిమానుల ఆసక్తిని చంపేస్తున్నాయి' అని అశ్విన్ వివరించాడు.

# సచిన్ కూతురిపై ట్రోలింగ్.. మండిపడుతున్న అభిమానులు!




క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. సచిన్ కూతురుగా పరిచయమై మంచి పాపులారిటీ సంపాదించుకున్న సారా టెండూల్కర్ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్గా ఉంటుంది. లేటెస్ట్గా గోవాలో సారా.. ప్రత్యక్షమైనట్లు సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది. ఇంటర్నెట్ డెస్క్: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె, వ్యాపారవేత్త అయిన సారా టెండూల్కర్ సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్ను ఎదుర్కొంటోంది. దీనికి కారణం.. కొత్త సంవత్సరం వేళ ఆమె గోవా వీధుల్లో తన స్నేహితులతో తిరుగుతున్నట్లు ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను ఎప్పుడు రికార్డ్ చేశారో అనే దానిపై స్పష్టత లేదు. కానీ.. కొందరు నెటిజన్లు మాత్రం.. ఇది నూతన సంవత్సర వేడుకల సమయంలో తీసినట్లు చిత్రీకరిస్తున్నారు. ఆ వీడియోలో సారా తన స్నేహితులతో కలిసి రోడ్డుపై నడుస్తూ కనిపించింది. అయితే.. ఆమె చేతిలో ఒక సీసా పట్టుకుని ఉంది. అది బీర్ బాటిల్ అని ఆరోపిస్తూ కొంతమంది నెటిజన్లు సారా టెండూల్కర్పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలోకి సచిన్ టెండూల్కర్ పేరునూ లాగుతూ విమర్శలు గుప్పిస్తున్నారు. సారా... సచిన్ పరువు తీస్తున్నారంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రోల్స్పై మరోవైపు.. సారా కు సోషల్ మీడియాలో మద్దతు కూడా లభిస్తోంది. అంతేకాక సచిన్ అభిమానులు తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ చేసేవారిపై ఫైర్ అవుతున్నారు. ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదంటూ మండిపడుతున్నారు. 'సారా చేతిలో బాటిల్ ఉంటే.. సచిన్ మద్యం ప్రమోట్ చేస్తున్నట్లు ఎలా అవుతుంది? ఆమె డ్రింక్ తీసుకోకూడదా?' అని ఒక యూజర్ ప్రశ్నించారు. అసలు అది బీరా లేక ఇతర మద్యం బాటిలా అనేది ఎలా చెబుతున్నారంటూ సారాను విమర్శించే వారిపై పలువురు మండిపడుతున్నారు. ఇందులో ట్రోల్ చేయడానికి ఏముందని, అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఇంకొందరు సారాకు మద్దతుగా నిలుస్తున్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com